# వైకల్యం కల వ్యక్తుల హక్కుల చట్టం 2016

# The Rights of Persons with Disabilities Act, 2016

# వికలాంగుల హక్కుల చట్టం 2016 - ముఖ్యాంశాలు

- సెక్షన్ 7/4 ఎబిసిడి ప్రకారం వికలాంగులపై వేధింపులు, హింస, దోపిడి, ఇతర అఘాయిత్యాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే బాధ్యతలనుండి పోలీస్ అధికారి తప్పించుకునే అవకాశం లేదు.
- సెక్షన్ 20/5 ప్రకారం కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న వికలాంగులకు న్యాయం, హక్కుల కోసం ప్రభుత్వం అధిక మద్దతు ఇవ్వాలి.
- సెక్షన్ 29హెచ్ సైగల భాషలో అనువాదంతో సబ్ టైటిల్స్‌తో టీవీ కార్యక్రమాలు రూపొందించి బధిరులు (మాట వినికిడి లోపం గల వ్యక్తులు) పాల్గొనేటట్లు చూడాలి.
- సెక్షన్ 21 ప్రకారం ప్రతి ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ఈ చట్టం నిర్దేశాలకు అనుగుణంగా అనుకూల విధానం చేయాలి.
- సెక్షన్ 23/1 ప్రకారం ప్రతి ప్రభుత్వ సంస్థలో నైపుణ్యాభివృద్ధి సంబంధిత ఫిర్యాదులపై 2 వారాలలో సత్వర చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలి.
- సెక్షన్ 24/1 ప్రకారం ప్రభుత్వం ద్వారా ఇతరులకు సంబంధించిన పథకాలు, కార్యక్రమాలకంటే వికలాంగులకు అదనంగా 25% సహాయం చేయాలి.
- సెక్షన్ 32/ 1,2 ప్రకారం ప్రభుత్వ, ప్రభుత్వ నిధులు పొందే ఉన్నత విద్యా సంస్థల్లో 5% సీట్లు, 5 సంవత్సరముల వయస్సు సడలింపుతో వికలాంగులకు తప్పక కేటాయించాలి.
- సెక్షన్ 35 ప్రకారం ప్రైవేటు సంస్థల్లో 5% ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహించాలి.
- సెక్షన్ 37 ప్రకారం వ్యవసాయభూమి, ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, వినోద కేంద్రాలు, గృహాల నిర్మాణం, వృత్తి కేంద్రాలు, వ్యాపారసంస్థల కేటాయింపులో 5% రిజర్వేషన్ కల్పిస్తూ మహిళలకు ప్రాధాన్యతనివ్వాలి.
- సెక్షన్ 84 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో సెషన్ కోర్టును లేదా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, వికలాంగుల హక్కుల రక్షణకు ప్రత్యేక న్యాయవాదిని నియమించాలి.
- సెక్షన్ 89 ప్రకారం ఈ చట్టం ఆదేశాలు, చట్టపర నిబంధనలను ఉల్లంఘిస్తే రూ. 5 లక్షల వరకు జరిమానా విధించబడును.
- సెక్షన్ 91 ప్రకారం వికలాంగుల ప్రయోజనాలకు లబ్దిని మోసం చేస్తే 2 సంవత్సరాలు జైలు శిక్ష రూ. 2 లక్షల జరిమానా లేదా రెండు శిక్షలను కలిపి విధించవచ్చును.
- సెక్షన్ 92 ప్రకారం వికలాంగులను కించపర్చినా, అవమానించినా, భయపెట్టినా, మాన మర్యాదలు భంగపర్చినా, పెత్తనం చేసినా, లైంగిక దాడి చేసినా, లైంగికంగా వాడుకున్నా, గాయపర్చినా, భావజాలంపై దాడిచేసినా , సహాయ పరికరాన్ని ధ్వంసం చేసినా 6 నెలల నుండి 5 సంవత్సరములవరకు జైలు శిక్ష విధించబడును.
- సెక్షన్ 93 ప్రకారం చట్టానికి సంబంధించిన డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్లు, పుస్తకాలు, ఖాతాలు మరియు ఇతర సమాచారం ఇవ్వకపోతే సంబంధితులకు రూ. 25,000/- జరిమానా. రెండవ సారి అయితే రోజుకు రూ. 1000/- అదనపు జరిమానా విధించబడును.

www.apdhhgoa.com



# The Rights of Persons with Disabilities Act, 2016

# వికలాంగుల హక్కుల చట్టం 2016

## విషయసూచిక


| | | |
|---|---|---|
| అధ్యాయం I ప్రాథమికం | సెక్షన్ 1-2 | పేజి నెం.4 |
| అధ్యాయం II హక్కులు మరియు ప్రయోజనాలు | సెక్షన్ 3-15 | 7 |
| అధ్యాయం III విద్య | సెక్షన్ 16-18 | 12 |
| అధ్యాయం IV నైపుణ్య అభివృద్ధి, ఉపాధి | సెక్షన్ 19-23 | 14 |
| అధ్యాయం V సామాజిక భద్రత, ఆరోగ్యం, పునరావాసం, వినోదం | సెక్షన్ 24-30 | 15 |
| అధ్యాయం VI కనీస వైకల్య వ్యక్తులకు ప్రత్యేక నిబంధనలు | సెక్షన్ 31-37 | 19 |
| అధ్యాయం VII అధిక మద్దతు అవసరమున్న వైకల్య వ్యక్తులకు ప్రత్యేక రాయితీలు | సెక్షన్ 38 | 21 |
| అధ్యాయం VIII సంబంధిత ప్రభుత్వాల విధులు బాధ్యతలు | సెక్షన్ 39-48 | 21 |
| అధ్యాయం IX వైకల్యంగల వ్యక్తుల కోసం పనిచేసే సంస్థల రిజిస్ట్రేషన్,నిధులు | సెక్షన్ 49-55 | 24 |
| అధ్యాయం X ప్రత్యేక వైకల్యం ధృవీకరణ | సెక్షన్ 56-59 | 26 |
| అధ్యాయంXI వైకల్యంపై కేంద్ర రాష్ట్ర సలహా బోర్డులు, జిల్లా కమిటీలు | సెక్షన్ 60-73 | 27 |
| అధ్యాయం XII వికలాంగుల ప్రధాన కమిషనర్ , రాష్ట్ర కమిషనర్ | సెక్షన్ 74-83 | 33 |
| అధ్యాయం XIII ప్రత్యేక కోర్టు | సెక్షన్ 84-85 | 38 |
| అధ్యాయం XIV వైకల్యం గల వ్యక్తుల జాతీయ నిధి | సెక్షన్ 86-87 | 38 |
| అధ్యాయం XV వైకల్యం గల వ్యక్తుల రాష్ట్ర నిధి | సెక్షన్ 88 | 39 |
| అధ్యాయం XVI నేరాలు అపరాధ రుసుములు | సెక్షన్ 89-95 | 39 |
| అధ్యాయం XVII ఇతరములు | సెక్షన్ 96-102 | 41 |
| అనుబంధం (పేర్కొన్న 21 రకాల వైకల్యాల) అధికారిక ప్రకటన | షెడ్యూలు | 44-46 |
| ఐక్యరాజ్య సమితి వికలాంగుల హక్కుల ఒప్పందం ముఖ్యాంశాలు | | 47 |


## ముఖ్య గమనిక

**వికలాంగుల హక్కుల చట్టం 2016 గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు తెలుగులో అనువాదం చేసి ముద్రిస్తున్నాము. మా ఈ ప్రయత్నంలో అనువాదం,** DTP, Editings, proof reading, printing etc. **ప్రక్రియలో ఏమైన అచ్చుతప్పులుంటే సరైన వివరణ కోసం ఆంగ్లంలోని భారత రాజపత్రము** (The Rights of Persons with Disabilities Act 2016) **మాత్రమే ఆధారంగా తీసుకోవాలి. న్యాయపర అంశాలకు మేము బాధ్యత వహించము.**

**ప్రచురణకై ప్రదాన సంపాదకులు, అనువాద సమన్వయకర్తగా వ్యవహరించిన శ్రీ ఎం. శ్రీనివాసులు, వికలాంగుల వార్తా తేజ , అధ్యక్షులు వికలాంగుల నెట్‌వర్క్ హైదరాబాద్, తెలంగాణ.**

**వివరాలకు సంప్రదించగలరు** Mobile & whatsup : **9440360507,** E-mail: npdoindia@gmail.com

www.apdhhgoa.com



# భారత రాజపత్రం
# అసాధారణ విభాగం II
## శాసన మరియు న్యాయమంత్రిత్వశాఖ (శాసన విభాగం)

(న్యూఢిల్లీ, బుధవారం 27 డిసెంబరు, 2016)

# వైకల్యం గల వ్యక్తుల హక్కుల చట్టం -2016

(నెం. 49/2016)

వైకల్యంగల వ్యక్తుల హక్కులు, అందుకు సంబంధించిన విషయాలపై ఐక్యరాజ్య సమితి ఒప్పంద నిర్ణయాలకు అనుగుణంగా ఏర్పాటైన చట్టం వైకల్యంగల వ్యక్తుల హక్కుల గురించి 13 డిసెంబర్ 2006 తేదీన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశ తీర్మానము ఈ క్రింది విధంగా వైకల్యంగల వ్యక్తుల సాధికారతకు మార్గదర్శక సూత్రాలు నిర్దేశించినది:

(ఎ) స్వాభావిక ఘనత పట్ల గౌరవం, సొంత నిర్ణయాలు తీసుకునేందుకు స్వేచ్ఛతో కూడిన వ్యక్తిగత స్వయం నిర్ణయాధికారము, వ్యక్తుల స్వాతంత్ర్యం;

(బి) వివక్షలేని;

(సి) సమాజ స్రవంతిలో కలిసిపోయే విధంగా, సంపూర్ణ, ప్రభావభరిత భాగస్వామ్యము;

(డి) విభిన్నత పట్ల గౌరవము, మానవ వైవిధ్యంలో భాగంగా వైకల్యంగల వ్యక్తులను స్వీకరించుట మరియు మానవత్వం.

(ఇ) అవకాశాలలో సమానత్వం

(ఎఫ్) అందుబాటులో ఉండుట;

(జి) స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం

(హెచ్) వైకల్యంగల పిల్లలలో రూపొందుతున్న సామర్థ్యాల పట్ల గౌరవము మరియు, తమ ఉనికిని కాపాడుకునేందుకు వైకల్యంగల పిల్లలకు గల హక్కుల పట్ల గౌరవము.

పై ఐక్యరాజ్య సమితి తీర్మానంపైన భారతదేశం సంతకం చేసింది. అదే తీర్మానానికి 2007 అక్టోబర్ 1వ తేదీన భారతదేశం ఆమోదం తెలిపింది. కావున, పైన చెప్పిన తీర్మానాన్ని అమలు పరచడం అవసరమని గుర్తించినది. భారతదేశ గణతంత్రపు అరవై ఏడవ సంవత్సరంలో పార్లమెంటుచే చట్టం చేయబడినది.

### అధ్యాయం I ప్రాథమికం

సంక్షిప్త శీర్షిక, పరిధి ప్రారంభం **1.**(1) ఈ చట్టం వైకల్యంగల వ్యక్తుల హక్కుల చట్టం, 2016గా పిలువబడుతుంది.

నిర్వచనాలు : (2) కేంద్ర ప్రభుత్వం తన అధికారిక గెజెట్ నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించిన తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వస్తుంది.

**2.** సందర్భం వేరే విధమైన అవసరాన్ని కల్పిస్తే తప్ప, ఈ చట్టంలో

(ఎ) 'అప్పీలు అధికారి' అంటే సెక్షన్ 14 సబ్ సెక్షన్ (3) కింద లేక సెక్షన్ 53 సబ్ సెక్షన్ (1) లేక సెక్షన్ 59 సబ్ సెక్షన్ (1)చే (కేసునుబట్టి) నియమించబడిన అధికారి

(బి) 'సముచిత ప్రభుత్వం' అంటే :

(I) కేంద్ర ప్రభుత్వం లేదా, పూర్తిగా కాని చాలావరకు కాని, ఆ ప్రభుత్వం చేత ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైనా సంస్థ, లేదా కేంద్ర ప్రభుత్వ కంటోన్మెంట్ చట్టం, 2006 ప్రకారం ఏర్పాటైన కంటోన్మెంటు బోర్డు.

(II) రాష్ట్ర ప్రభుత్వం లేదా ఆ ప్రభుత్వం ద్వారా పూర్తిగా కాని, చాలావరకు కాని, ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైనా సంస్థ, లేదా రాష్ట్ర ప్రభుత్వ కంటోన్మెంటు బోర్డు కాకుండా, ఏదైనా స్థానిక అధికారిక సంస్థ.

(సి) 'అవరోధము' అంటే సమాజంలో వైకల్యంగల వ్యక్తులు పూర్తిగా, సమర్థవంతంగా పాల్గొనేందుకు అడ్డుపడే సమాచార, సాంస్కృతిక, ఆర్థిక, పర్యావరణ, సంస్థగత, రాజకీయ, సామాజిక, మనస్తత్వపరమైన, వ్యవస్థాపరమైన ఏ విషయమైనా.

(డి) 'సంరక్షకుడు' అంటే వైకల్యంగల వ్యక్తులకు, పారితోషికం తీసుకుని గాని, తీసుకోకుండా గాని, సేవలు, మద్దతు, సహాయము అందించే వ్యక్తులు. వారు తల్లిదండ్రులైనా కావచ్చును. కుటుంబ సభ్యులైనా కావచ్చును. ఇతరులైనా కావచ్చును.

(ఇ) 'ధృవీకరించే అధికారి' అనగా సెక్షన్ 57 సబ్ సెక్షన్ (*1*) క్రింద నియుక్తుడైన అధికారి;

(ఎఫ్) 'సమాచారం తెలపడం' అంటే, భాషలు, పాఠాన్ని ప్రదర్శించడం, బ్రెయిలీ, వ్యవహార సమాచారం, సంజ్ఞలు, పెద్ద అచ్చువ్రాత, అందుబాటులో వుండే బహుళ సమాచార సాధనాలు (మల్టీ మీడియా), రాత, శ్రవణ, దృశ్య, వీడియో ప్రదర్శనలు, సంజ్ఞల భాష, మామూలు భాష, చదివే మనిషి, పూరించే లేక ప్రత్యామ్నాయ రూపాలతో కూడిన సమాచార సాధనాలు, నమూనాలు మరియు, అందుబాటులోవున్న సమాచార, వ్యక్తీకరణ, సాంకేతిక పరిజ్ఞానము.

(జి) 'సమర్ధ అధికారి' అనగా సెక్షన్ 49 ప్రకారం చట్టబద్ధంగా నియమించబడినఅధికారి.

(హెచ్) 'వివక్ష' అనగా అంగ వైకల్యమును బట్టి వివక్ష. అనగా, అంగ వైకల్యమును బట్టి వ్యత్యాసం, బహిష్కరణ, ఆంక్షలు విధించి, తద్వారా రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పౌర మరియు యితర రంగాలలో, యితరులతో సమానంగా మానవ హక్కులు, మౌలిక స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వారు గుర్తించడంలోను, అనుభవించడంలోను వారిని ఆటంకపరచే లేదా తొలగించే ఉద్దేశం లేదా ఆ పర్యవసానంతో కూడిన వైఖరి.

(ఐ) 'సంస్థలు' అనగా ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు;

(జె) 'నిధులు' అనగా సెక్షన్ 86 ప్రకారం విధించబడిన జాతీయ నిధులు.

(కె) 'ప్రభుత్వ సంస్థలు' అనగా కేంద్ర చట్టం ద్వారా లేదా రాష్ట్ర చట్టం ద్వారా లేదా, ప్రభుత్వ యాజమాన్యంలో లేదా నియంత్రణలో లేదా సహాయంచే నడుస్తున్న సంస్థలు, లేదా స్థానిక సంస్థలు, లేదా 2013 కంపెనీల చట్టం సెక్షన్ 2 నిర్వచించిన ప్రభుత్వ కంపెనీ.

(ఎల్) 'అధిక మద్దతు' అనగా వైకల్యంగల వ్యక్తుల పట్ల శారీరక, మానసిక, ఇతరత్రా ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండడం, కనీస వైకల్యంగల వ్యక్తులు తమ రోజువారీ పనులు చేసుకునేందుకు అవసరమైన తోడ్పాటు, జీవితానికి సంబంధించిన వివిధ అంశాలకు సంబంధించి, అనగా విద్య, ఉద్యోగం, కుటుంబ జీవనం, సమాజ జీవనం, వైద్యం, చికిత్స వంటి విషయాలలో పాలుపంచుకునేందుకు, సౌకర్యాలను

వినియోగించుకునేందుకు స్వతంత్రమైన, తెలియ గలిగిన నిర్ణయాలు తీసుకునేందుకు మద్దతు.

(ఎం) 'విలీన విద్య' అంటే ఇతర విద్యార్థులతో సమానంగా వైకల్యంగల వ్యక్తులు కలిసి నేర్చుకునే విధమైన విద్యా వ్యవస్థ. వివిధ రకాలైన వైకల్యంగల విద్యార్థులకు అనుగుణంగా అవసరమైన బోధనా మరియు సముపార్జన వ్యవస్థ.

(ఎన్) 'సమాచార సాంకేతిక పరిజ్ఞానం' అనగా టెలికాం సేవలు, వెబ్ ఆధారిత సేవలు, ఎలక్ట్రానిక్స్, ముద్రణ సేవలు, డిజిటల్ సంబంధిత సేవలకు సంబంధించిన సమాచార, సాంకేతిక సంబంధమైన వినూత్న పద్ధతులు, సేవలు;

(ఒ) 'సంస్థ' అనగా వైకల్యంగల వ్యక్తుల స్వీకరణ, సంరక్షణ, పరిరక్షణ, విద్య, శిక్షణ, పునరావాసం, ఇతర సేవలందించేందుకు అవసరమైన సంస్థలు;

(పి) 'స్థానిక సంస్థలు' అనగా రాజ్యాంగంలోని 243పి ఆర్టికల్‌లోని క్లాజు (ఇ) మరియు క్లాజు (ఎఫ్)లు నిర్వచించిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కంటోన్మెంటు చట్టం, 2006 ప్రకారం ఏర్పాటైన కంటోన్మెంటు బోర్డులు మరియు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ చట్టాల ప్రకారం ఏర్పాటై, ప్రభుత్వ నియంత్రణ కలిగిన ఏవైనా ఇతర సంస్థలు;

(క్యూ) 'ప్రకటన' అనగా ప్రభుత్వ గెజెట్‌లో ప్రచురితమైన ప్రకటన, 'ప్రకటించిన' లేదా 'ప్రకటింపబడిన' తగిన విధంగా అన్వయించాలి;

(ఆర్) 'కనీస వైకల్యంగల వ్యక్తుల గుర్తింపు' అనగా 40 శాతానికి తక్కువ కాకుండా నిర్ణయింపబడిన వైకల్యం కలిగి ఉండాలి. వైకల్యాన్ని కచ్చితంగా ఎంత ఉండాలనే వివరణ లేని వైకల్యాల విషయంలో ధృవీకరణ అధికారి జారీచేసే ధృవీకరణ పత్రంద్వారా సంబంధిత వైకల్య శాతాన్ని లెక్కించి వైకల్యంగల వ్యక్తులుగా గుర్తించడం జరుగుతుంది;

(ఎస్) 'వైకల్యం గల వ్యక్తి' అనగా ఓ వ్యక్తి దీర్ఘకాలంగా శారీరక, మానసిక, వివేచనాపరంగా లేదా ఇంద్రియాల వైకల్యపరంగా సమాజంలోని ఇతరులతో సమర్ధవంతంగా, సమానంగా పూర్తి స్థాయిలో పాల్గొనేందుకు అడ్డంకులు, అవరోధాలు కల వ్యక్తి.

(టి) 'అధిక మద్దతు అవసరమైన వైకల్యం గల వ్యక్తి' అనగా సెక్షన్ 58 క్లాజు (ఎ), సబ్ సెక్షన్ (2) ప్రకారం ధృవీకరించబడిన కనీస వైకల్యం కలిగి, అధిక మద్దతు అవసరమైన వ్యక్తి.

(యు) 'విధించబడిన' అనగా చట్టంలో చేయబడిన నియమాలచే విధించబడిన అని అర్థం;

వి) 'ప్రైవేటు సంస్థ' అనగా తగిన ప్రభుత్వం లేదా ప్రకటన పేర్కొనిన కంపెనీలు, వ్యాపార సంస్థలు, సహకార లేదా ఇతర సొసైటీలు, సంఘాలు, ట్రస్టులు, ఏజెన్సీలు, విద్యా సంస్థలు, సంఘటనలు, యూనియన్‌లు, ఫాక్టరీలు, ఇతర వ్యవస్థలు;

(డబ్ల్యూ) 'ప్రజోపయోగ భవనాలు' అనగా ప్రభుత్వ భవనాలు గాని, ప్రైవేటు భవనాలు గాని, పెద్ద ఎత్తున ప్రజలు వాడే లేదా ఉపయోగించే, విద్య, వృత్తి సంబంధిత, పని ప్రదేశాలు, వ్యాపార ప్రదేశాలు, ప్రజా ప్రయోజన ప్రాంతాలు, మత, సాంస్కృతిక,విరామ, వినోద ప్రదేశాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు, చట్టాన్ని అమలుచేసే ఏజెన్సీలు, సంస్కరణ కేంద్రాలు లేదా న్యాయ ఫోరంలు, రైల్వే స్టేషన్‌లు, ప్లాట్‌ఫారాలు,

బస్సు స్టాండులు, విమానాశ్రయాలు, జలమార్గాలు;

(ఎక్స్) 'ప్రజా సౌకర్యాలు, సేవలు' అనగా పెద్ద ఎత్తున ప్రజలకు సేవలందించే సంస్థలు, గృహ, విద్య, వృత్తి శిక్షణ, ఉపాధి–ఉద్యోగ వృద్ధి సేవలు, దుకాణ,క్రయ విక్రయ సేవలు, మతపరమైన, సాంస్కృతిక, వినోద–వైద్య–ఆరోగ్య పునరావాస సేవలు, బ్యాంకింగ్, ఆర్థిక, బీమా, సమాచార, తపాలా, న్యాయసంబంధ, పౌర వినియోగ, రవాణా సేవలు.

(వై) 'సముచిత వసతి' అనగా వైకల్యం కలిగిన వ్యక్తులు ఇతరులతో సమానంగా తమ హక్కులను కలిగి ఉండి, వాటిని అనుభవించేందుకు వారికి అనుగుణంగా ఎటువంటి అసమతూకమైన, అనవసరమైన ప్రయాస కలుగకుండా అవసరమైన సముచితమైన మార్పులు, సర్దుబాట్లతో కూడిన వసతి.

(జెడ్) 'గుర్తింపు పొందిన సంస్థ' అనగా పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ చట్టాల ద్వారా నమోదైన వైకల్యంగల వ్యక్తుల సంఘం, వైకల్యంగల వ్యక్తుల తల్లిదండ్రుల సంఘం, వైకల్యంగల వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన సంఘం, ప్రభుత్వేతర, స్వచ్ఛంద, సేవా సంస్థ, లేదా ట్రస్టు లేదా సొసైటీ మరియు, వైకల్యం గల వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేసే లాభాపేక్ష లేని సంస్థ.

(జెడ్ఎ) 'పునరావాసం' అనగా వైకల్యం గల వ్యక్తులు గరిష్ట శారీరక, ఇంద్రియపరమైన, మేధోపరమైన, మానసిక, పరిసరాలకు సంబంధించిన, సామాజిక వ్యవహార స్థాయిలను అందుకొని కొనసాగేందుకు వీలుగా వారు సమర్థులుగా రూపొందుటకు తోడ్పడే ప్రక్రియ.

(జెడ్బి) 'ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్' అనగా ప్రభుత్వం చేత ఏర్పాటుచేయబడిన కార్యాలయము లేదా సంస్థ చేత సమాచారాన్ని సేకరించి పొందుపరచడం, లేనిపక్షంలో ఒక రిజిస్టర్ నందు నమోదు చేయడం వంటిది.

ఈ క్రింది వివరాలు అందు లభ్యమౌతాయి.

(i) వైకల్యం గల వ్యక్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వ్యక్తులు;

(ii) ఉద్యోగావకాశాలు కోరుకునే వైకల్యం గల వ్యక్తులు;

(iii) ఉద్యోగావకాశాలు కోరుకునే కనీస వైకల్యం గల వ్యక్తులకు అందుబాటులో వున్న ఖాళీలు.

(జెడ్సి) 'పేర్కొనబడిన వైకల్యం' అనగా ప్రకటనలో తెలుపబడిన వైకల్యం;

(జెడ్డి) 'రవాణ వ్యవస్థ' అనగా రోడ్డు, రైలు, విమాన, నీటి రవాణా వంటి వ్యవస్థలతో గమ్యం చేరేంతవరకు సమాంతర రవాణ వ్యవస్థ అనగా చిన్న రోడ్డు, వీధికి కూడా చేరుకోగలిగిన వసతులు.

(జెడ్ఇ) 'సార్వత్రిక రూపకల్పన' అనగా వైకల్యం గల వ్యక్తుల సౌకర్యార్థం ఉత్పత్తులను, పరిసర ప్రాంతాలను, కార్యక్రమాలను, సేవలను అందరూ వాడుకోగలిగిన విధంగా, అనగా ప్రత్యేక మార్పులు, రూపకల్పనలు అవసరంలేని విధంగా రూపకల్పన చేయడం. ఈ రూపకల్పన వైకల్యం గల వ్యక్తులలోని ప్రత్యేకులకు సహాయక పరికరాల వాడకానికి అనువుగా వుండేటట్లు అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో చేయాలి.

## అధ్యాయం II హక్కులు మరియు ప్రయోజనాలు

సమానత్వం, పక్షపాత రహితం

3. (*1*) వైకల్యం గల వ్యక్తులు తమ హక్కులు పొందే విధంగా సంబంధిత ప్రభుత్వం చర్యలు

చేపట్టాలి. సమానత్వపు హక్కు, గౌరవప్రద జీవితం, ఇతర పౌరుల వలె ఆమె లేక అతడు సమ్మతితో కూడిన ఉనికిని కలిగి ఉండేందుకు తగిన చర్యలు తప్పక తీసుకోవాలి.

(2) వైకల్యం గల వ్యక్తుల సామర్థ్యాన్ని ఉపయోగించుకునే విధంగా అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేయవలసిన బాధ్యత సంబంధిత ప్రభుత్వంపై ఉంది.

(3) ఏదైన న్యాయసమ్మతమైన లక్ష్యాన్ని చేరుకునేందుకు తగిన సాధనమైతే తప్ప, వైకల్యం గల ఏ వ్యక్తి పట్ల, వారి వైకల్యం కారణంగా వివక్ష చూపకూడదు.

(4) కేవలం వైకల్యం కారణంగా చూపుతూ ఆమె లేక అతని వ్యక్తిగత స్వేచ్ఛను హరించకూడదు.

(5) వైకల్యం గల వ్యక్తులకు హేతుబద్ధమైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి.

వైకల్యం గల మహిళలు, పిల్లలు

**4.** (*1*) వైకల్యం గల మహిళలు, పిల్లలు తమ హక్కులు యితరులతో సమానంగా అనుభవించేటట్లు సంబంధిత ప్రభుత్వము, స్థానిక అధికారులు తగిన చర్యలు చేపట్టాలి.

(2) వైకల్యం గల పిల్లలు తమ జీవితాలను ప్రభావితం చేసే అన్ని అంశాలపై తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే హక్కును యితరులతో సమానంగా తప్పక కలిగి ఉండేందుకు సంబంధిత ప్రభుత్వము మరియు స్థానిక అధికారులు చర్యలు చేపట్టాలి.

సమాజ జీవితం

**5.** (*1*) వైకల్యం గల వ్యక్తులకు సమాజంలో జీవించే హక్కు ఉంది.

(*2*) వైకల్యం గల వ్యక్తులు ఈ క్రింది స్థితిగతులను కలిగి ఉండేందుకు సంబంధిత ప్రభుత్వం కృషి చేయాలి:

(ఎ) ఒకే ప్రత్యేకమైన నివాస ప్రదేశంలో ఉండాలని నిర్బంధించబడకూడదు.

(బి) తమ వయసు, లింగం పట్ల తగిన శ్రద్ధ చూపుతూ, జీవనానికి అవసరమైన మద్దతుతో కూడిన వ్యక్తిగత సేవలతోపాటు, తగినంత గృహ వసతి మరియు యితర కమ్యూనిటీ సేవలను అందుబాటులో ఉంచాలి.

క్రూరమైన, అమానుషమైన ప్రవర్తన నుండి రక్షణ

**6.** (*1*) వైకల్యం గల వ్యక్తులపై ఎటువంటి వేదింపులు, హింస, కించపరచడం వంటి అమానుష క్రియలకు పాల్పడకుండా వారిని కాపాడేందుకు అవసరమైన సంబంధిత చర్యలు ప్రభుత్వం చేపట్టాలి;

(2) వైకల్యం గల వ్యక్తులపై ఎటువంటి పరిశోధనలను చేపట్టడానికి వీలులేదు. ఒకవేళ,

(*i*) అతడు లేక ఆమె నుండి స్వేచ్ఛగా మరియు తెలియగలిగిన అనుమతి పొందినట్లు ధృవీకరించే అందుబాటులో వున్న మార్గాలు, సాధనాలు మరియు సమాచార నమూనాల ద్వారా, మరియు,

(*ii*) సెక్షన్ 2 (జెడ్) క్లాజ్ కింద నమోదు చేయబడిన సంస్థ సభ్యులచేగాని, స్వయంగా వైకల్యం గల వ్యక్తులలో సగానికి తగ్గని సభ్యులచేగాని, సంబంధిత ప్రభుత్వపు ఉద్దేశం కోసం, నిర్దేశించబడిన పద్ధతిలో నియుక్తమైన ఏదైనా వైకల్య పరిశోధనా కమిటీ యొక్క ముందస్తు అనుమతి ఉన్నయెడల మాత్రమే వారిపై పరిశోధనలు చేయాలి.

**వేదింపు, హింస, దోపిడీల నుండి రక్షణ**

**7.** (*1*) వైకల్యం గల వ్యక్తులను అన్ని విధాలైన వేదింపులు, హింస, దోపిడీల నుండి రక్షించేందుకు తగిన చర్యలు సంబంధిత ప్రభుత్వం తీసుకోవాలి:

(ఏ) వేదింపులు, హింస, దోపిడీ సంఘటనలను గుర్తించి, వాటిపై న్యాయపరమైన పరిష్కారాలను అందించాలి;

(బి) అటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకొని, వాటిని రిపోర్టు చేయటానికి తగిన పద్ధతులను విధించాలి.

(సి) అటువంటి సంఘటనలకు గురైన బాధితులను రక్షించేందుకు, కాపాడేందుకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

(డి) ప్రజలకు అటువంటి సంఘటనలపై అవగాహన కల్పించి వీటిపై తగిన సమాచారాన్ని అందుబాటులో వుంచాలి.

(2) ఏ వ్యక్తి అయినా, లేక గుర్తింపు పొందిన సంస్థ గాని వైకల్యం గల వ్యక్తులు వేదింపులు, హింస, దోపిడి వంటి అఘాయిత్యాలకు గురైనట్లు లేదా గురికాబోతున్నట్లు భావిస్తే దానికి సంబంధించిన సమాచారాన్ని ఆ సంఘటన జరిగే ప్రాంత పరిధిలోని స్థానిక కార్యనిర్వహక మేజిస్ట్రేట్‌కు అందించాలి;

(3) సమాచారాన్ని పొందిన కార్యనిర్వహక మేజిస్ట్రేట్, అటువంటి అఘాయిత్యాలను ఆపేందుకు లేదా నివారించేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టి, వైకల్యం గల వ్యక్తికి రక్షణ కల్పిస్తూ తగిన ఆదేశాలు జారీచేయాలి;

(ఏ) బాధితుని వేదింపుల నుండి కాపాడేందుకు, పోలీసులకు గాని, వైకల్యం గల వ్యక్తుల కోసం పనిచేస్తున్న సంస్థలకు గాని వారి సంరక్షణ, పునరావాసం నిమిత్తం తగిన అధికారాలను యివ్వాలి;

(బి) వైకల్యం గల వ్యక్తి కోరితే, ఆ వ్యక్తికి తగిన భద్రతను కల్పించాలి;

(సి) వైకల్యం గల వ్యక్తికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి;

(*4*) వైకల్యం గల వ్యక్తిపై వేదింపులు, హింస, దోపిడి వంటి అఘాయిత్యం జరుగుతుందన్న ఫిర్యాదు లేక సమాచారం అందుకున్న పోలీసు అధికారి ఆ వ్యక్తికి ఈ క్రింది విషయాలు తెలపాలి;

(ఏ) సబ్ సెక్షన్ (2) ప్రకారం అతడు లేక ఆమె తనకు రక్షణ కల్పించాలని కోరుతూ మేజిస్ట్రేట్‌కు విన్నవించే హక్కు కలిగి వున్నారని;

(బి) వైకల్యం గల వ్యక్తుల పునరావాసం కోసం దగ్గరలో పనిచేస్తున్న సంస్థల గురించిన సమాచారం ఆ వ్యక్తికి అందించాలి;

(సి) ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని;

(డి) ఆ నేరానికి సంబంధించి ఈ చట్ట ప్రకారం లేదా మరేదైనా చట్ట ప్రకారం ఫిర్యాదు నమోదు చేసే హక్కు వుందని; అందుకున్న సమాచారంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే బాధ్యత నుండి పోలీసు అధికారి తప్పించుకునేందుకు ఎటువంటి అవకాశాలు లేకుండా ఈ సెక్షన్ ఏర్పాటు చేయబడింది;

**45/ 1860** (5) ఆరోపింపబడిన ప్రవర్తన లేదా చర్యలు భారత శిక్షాస్మృతి ప్రకారంగాని, అమలులో ఉన్నమరి ఏ యితర చట్ట ప్రకారంగాని, నేరంగా కనిపిస్తే, కేసునుబట్టి, మరియు అధికార పరిధినిబట్టి

www.apdhhgoa.com



గాని, జ్యుడిషియల్ లేదా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసి నివేదించాలి.

రక్షణ భద్రత

**8.** (1) ప్రమాద సమయాలలో, ఆయుధ ఘర్షణ సమయాలలో, ప్రకృతి వైపరీత్యాలు అత్యవసర పరిస్థితులలో వైకల్యం గల వ్యక్తులు యితరులతో సమానంగా రక్షణ, భద్రత పొందాలి;

**53/2005** (2) వైకల్యం గల వ్యక్తుల రక్షణ, భద్రత కోసం విపత్తు నిర్వహణ చట్టం, 2005 సెక్షన్ 2 క్లాజ్ (ఇ) ప్రకారం విపత్తు నిర్వహణ కార్యక్రమాలలో వైకల్యం గల వ్యక్తులు పాల్గొనే విధంగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలు తగిన చర్యలు చేపట్టాలి;

**53/2005** (3) రాజ్యాంగంలోని విపత్తు నిర్వహణ చట్టం, 2005 సెక్షన్ 25 ప్రకారం జిల్లా విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ జిల్లాలోని వైకల్యం గల వ్యక్తుల వివరాల రికార్డును భద్రపరచి, ప్రమాద పరిస్థితులలో వారిని హెచ్చరించి, విపత్తు పట్ల వారి సన్నద్ధతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.

(4) ప్రమాదం, ఆయుధ ఘర్షణ, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు ఏర్పడిన తర్వాత అధికారులు పునర్నిర్మాణ చర్యలు చేపట్టే సమయంలో అందుకు సంబంధించిన రాష్ట్ర కమిషనర్‌ను సంప్రదించి, వైకల్యం గల వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా ఆ చర్యలు చేపట్టాలి;

గృహము, కుటుంబము

**9.** (1) వైకల్యాన్ని పరిగణనలోకి తీసుకొని వైకల్యం గల ఏ బాలలను అతని లేదా ఆమె తల్లిదండ్రుల నుండి వేరుచేయకూడదు. బాలుని క్షేమం కొరకు మాత్రమే అవసరమైన పరిస్థితులలో బిడ్డను తల్లిదండ్రుల నుండి తగిన కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే వేరుచేయాలి; సంబంధిత కోర్టు ఆ బిడ్డ బంధువులు, కుటుంబ సభ్యులకు గాని, సంఘంలోని ఏదైనా కుటుంబానికి గాని వారు కూడా సంరక్షించలేని పరిస్థితులలో ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి వారిని ప్రభుత్వ వసతి గృహంలో గాని, ప్రభుత్వేతర సంస్థకు చెందిన వసతి గృహంలో గాని అప్పగించవలసి యుంటుంది;

పునరుత్పత్తి హక్కులు

**10.** (1) వైకల్యం గల వ్యక్తులకు సంతానోత్పత్తి, కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి;

(2) వైకల్యం గల ఏ వ్యక్తి అయినా గాని తన స్వేచ్ఛాయుత తెలియగలిగిన సమ్మతి వుంటే తప్ప, యెటువంటి వైద్య చర్యలకూ గురిచేయబడకూడదు.

ఓటుహక్కు సౌకర్యం

**11.** వైకల్యం గల వ్యక్తులకు ఓటింగు కేంద్రాలు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు చర్యలు తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో అన్ని పరికాలు, పద్ధతులు వీరికి అర్థమై, సౌకర్యవంతంగా ఉండే విధంగా చూడాలి;

అందుబాటులో న్యాయం

**12.** (1) వైకల్యం గల వ్యక్తులు కోర్టులు, ట్రిబ్యునళ్లు, న్యాయ సంస్థలు, కమిషన్‌లు, పాక్షిక న్యాయ సంస్థలు, విచారణ అధికారాలు ఉన్న న్యాయపరమైన సంస్థలకు వైకల్యాన్నిబట్టి వెళ్లేందుకు వివక్ష లేకుండా సంబంధిత/తగిన ప్రభుత్వం తప్పక చర్యలు చేపట్టాలి;

(2) ప్రత్యేకంగా కుటుంబ సభ్యులకు దూరంగా నివసిస్తున్న వైకల్యం గల వ్యక్తులకు మరియు తమ న్యాయహక్కుల సాధనకోసం అత్యంత మద్దతు అవసరమైన వైకల్యం గల వ్యక్తులకు సముచితమైన మద్దతు చర్యలను సంబంధిత ప్రభుత్వం తీసుకోవాలి.

**39/ 1987** (3) 1987 న్యాయసేవా అధికారాల చట్టం క్రింద నియుక్తమైన జాతీయ న్యాయ సేవల

www.apdhhgoa.com



ప్రాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ, వైకల్యం గల వ్యక్తులు సముచిత వసతితో పాటు, తాము అందించే పథకాలు, కార్యక్రమాలు, సౌకర్యాలు, సేవలను యితరులతో సమానంగా తప్పక పొందేందుకు చర్యలు తీసుకోవాలి;

(4) సంబంధిత ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు :

(ఎ) ప్రభుత్వానికి సంబంధించిన అన్ని బహిరంగ పత్రాలు అందుబాటులో ఉండే నమూనాలలో ఉండేట్టు చూడాలి;

(బి) రిజిస్ట్రేషన్, ఇతర రికార్డులు, దస్త్రాలు నమోదు చేసుకునే విభాగాలు, కార్యాలయాలలో పత్రాలు, దస్త్రాల దాఖలా చేసేందుకు, తెరచి చూచుకొని భద్రపరుచుటకు,వీలుగా అవసరమైన పరికరాలు కలిగి ఉండాలి. పత్రాలు, దస్త్రాల విషయంలో వాటి సాక్ష్యాలు అందుబాటులో అనుకూలంగా ఉండే నమూనాలలో ఉండాలి;

(సి) వైకల్యం గల వ్యక్తులు ఇచ్చిన సాక్ష్యాలు, వాంగ్మూలాలు, వాదాలు, అభిప్రాయాలు వారు కోరిన భాష లేదా వ్యక్తీకరణ సాధనాలతో వెల్లడించేందుకు తగిన సౌకర్యాలు, పరికరాలను అందుబాటులో ఉంచాలి;

న్యాయ సామర్థ్యం **13.** (1) వైకల్యం గల వ్యక్తులు ఇతరులతో సమానంగా స్థిర, అస్థిర ఆస్తులు పొందటానికి, సంక్రమింపజేసుకోవటానికి తమ ఆర్థిక సంబంధమైన విషయాలపై నియంత్రణ కలిగి వుండాటానికి, బ్యాంకు రుణాలు, తాకట్టులు, యితర ఆర్థిక రుణ సౌకర్యాలు పొందటానికి హక్కు కలిగి ఉండే విధంగా సంబంధిత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి;

(2) వైకల్యం గల వ్యక్తులు యితరులతో సమాన స్థాయిలో, జీవితంలోని అన్ని విషయాలలో న్యాయపరమైన సామర్థ్యాన్ని (న్యాయం కోసం పోరాడగలిగే) అనుభవిస్తూ, చట్టం ముందు యితర వ్యక్తుల వలె, తాను కూడా సమాన గుర్తింపు పొందే హక్కును కలిగి వుండేటట్లు సంబంధిత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి;

(3) ఏదైనా ఆర్థిక, ఆస్తి, ఇతర ఆర్థిక లావాదేవీలలో వైకల్యం గల వ్యక్తికి, అతనికి మద్దతుగా ఉన్న వ్యక్తికి మధ్య తమ తమ ప్రయోజనాల మధ్య వైరుధ్యం కలిగినప్పుడు, మద్దతుగా ఉన్న వ్యక్తి ఆ లావాదేవీలో, ఆ వ్యవహారంలో తాను అందిస్తున్న మద్దతునుండి తప్పుకోవాలి;

వైకల్యం గల వ్యక్తికీ ఆ వ్యక్తికి మద్దతునిస్తున్న వ్యక్తుల మధ్య కేవలం రక్త సంబంధమైన, వియ్యసంబంధమైన, దత్తతద్వారా సంబంధాలు ఉన్నందువల్లనే వారి మధ్య పరస్పర ప్రయోజనాల వైరుధ్యం ఏర్పడుతుందనే అపోహ వుండకపోతేనే, పై విధంగా మద్దతునిస్తున్న వ్యక్తి తప్పుకోవాలి.

(4) వైకల్యం గల వ్యక్తి తనకు మద్దతుగా ఉన్న వ్యక్తియిస్తున్న మద్దతు పద్ధతి మార్పు, సర్దుబాటురద్దు చేసుకొని, వేరే వ్యక్తి మద్దతు తీసుకోవచ్చును. పైన చెప్పిన మార్పు, సర్దుబాటు లేదా రద్దు భవిష్యత్తు దృష్ట్యా మాత్రమే జరుగుతుంది. కనుక వైకల్యంగల వ్యక్తి, తనకు మద్దతునిచ్చిన వ్యక్తితో వున్న వెనకటి ఏర్పాటులో, మూడో వ్యక్తితో జరిగిన లావాదేవీని ఈ మార్పు రద్దు చేయదు.

(5) సహాయం చేస్తున్న వ్యక్తి వైకల్యం గల వ్యక్తి పట్ల వ్యక్తిత్వం, మర్యాద, గోప్యతలను గౌరవించాలి తప్ప, అతనిపై అనవసర ప్రభావాన్ని చూపకూడదు.

సంరక్షక సౌకర్యం **14.** ప్రస్తుతము అమలులో ఉన్న ఇతర చట్టాలలో ఉన్న అంశాలు ఏమైనప్పటికీ, ఈ చట్టం

www.apdhhgoa.com



అమలులో వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా కోర్టు గాని, ఇతరంగా నియుక్తమైన అధికార వ్యవస్థగాని వైకల్యం గల వ్యక్తి తగినంతగా, సముచితమైన మద్దతు పొందుతున్నప్పటికీ, న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే నిర్ణయాలను తీసుకోలేక పోతునట్లు గుర్తించినట్లైతే, మరొక పరిమిత సంరక్షకునితో,న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే నిర్ణయాలు అతని పక్షాన తీసుకునేలా, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఆ వైకల్యంగల వ్యక్తిని సంప్రదించి, మరింత మద్దతును యివ్వచ్చును. అట్టి మద్దతు అవసరమై, పరిమిత సంరక్షకత్వం మళ్ళీ మళ్ళీ యేర్పాటు చేసే అవసరమున్న వైకల్యం గల వ్యక్తి విషయంలో జిల్లా కోర్టు లేదా యితర నియుక్త అధికార వ్యవస్థ, ఆ అవసరాన్ని సమీక్షించి, అట్టి మద్దతు స్వభావ విధానాలను నిర్ణయించి, ఆ వ్యక్తికి సంపూర్ణ మద్దతు కల్పించాలి.

వివరణ : ఈ సబ్ సెక్షన్ ఉద్దేశం ఏమనగా "పరిమిత సంరక్షకుడు" అంటే వైకల్యం గల వ్యక్తికి, సంరక్షునికి మధ్య పరస్పర నమ్మకం, అవగాహన కలిగి ఉండి సంయుక్త నిర్ణయం తీసుకోవడం, నిర్ణీత కాలానికి, నిర్ణీత పరిస్థితికి పరిమితమై సమయానుకూలంగా వైకల్యం గల వ్యక్తి నిర్ణయానుసారంగా వ్యవహరించడమే సంరక్షకుని పని;

(2) ప్రస్తుతం అమలులో ఉన్న ఏ ఇతర చట్టాలు, నిబంధనలకు అనుగుణంగానైన నియమింపబడిన ప్రతి సంరక్షకుడు ఈ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుండి వైకల్యం గల వ్యక్తికి సంరక్షకుడిగా ఉన్న వ్యక్తి పరిమిత సంరక్షకునిగా వ్యవహరిస్తాడు;

(3) సంబంధిత అధికారి న్యాయ సంరక్షకుని నియమించడంపై వైకల్యం గల ఏ వ్యక్తికైనా అసంతృప్తి గాని, బాధ కలిగిన పక్షంలో అతడు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న తగిన అప్పీలు (నివేదనా) అధికార వ్యవస్థకు అప్పీలు (నివేదన) సంస్థకు చేసుకోవచ్చును.

మద్దతు ఏర్పరచే అధికార నియామకం

**15.** కమ్యూనిటీలో కదలిక తీసుకురావటానికి, వైకల్యం గల వ్యక్తులకు న్యాయపరమైన హోదాలో మద్దతునిచ్చే విషయంపై సామాజిక స్పృహకలిగించటానికి సంబంధిత ప్రభుత్వం, ఒకరు లేదా యెక్కువ అధికారులను నియమించాలి.(2) సబ్ సెక్షన్ (1) క్రింద నియమించబడిన అధికార వ్యవస్థ, సంస్థలలో నివసిస్తూ భారీ మద్దతు అవసరాలుగల వైకల్యం గల వ్యక్తులకు న్యాయపరమైన హోదాలో సముచితమైన మద్దతు ఏర్పాట్లు, అవసరమైన యితర యేర్పాట్లు చేయటానికి చర్యలు తీసుకోవాలి.

# అధ్యాయం III విద్య

విద్యా సంస్థల బాధ్యత

**16.** ప్రభుత్వం లేదా స్థానిక సంస్థల నుండి నిధులు, అనుమతి పొందిన అన్ని విద్యా సంస్థలు వైకల్యం గల పిల్లలకు మిళిత విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలి ఆ లక్ష్యం దిశగా క్రింది చర్యలు తీసుకోవాలి:

*(i)* ఎటువంటి వివక్ష చూపించకుండా పాఠశాలలో చేర్చుకొని, ఇతర విద్యార్థులకు సమానంగా వారికి విద్య, క్రీడలు, విరామ కార్యక్రమాలలో సమాన అవకాశం కల్పించాలి;

*(ii)* భవనాలు, ఆవరణ, ఇతర సౌకర్యాలను అందుబాటులో వుంచాలి.

*(iii)* ఒక్కొక్కరికి హేతుబద్ధమైన వసతి సౌకర్యాలు కల్పించాలి;

*(iv)* వ్యక్తిగతంగా గాని, ఇతరత్రాగాని, సంపూర్ణ మిళితవిద్య లక్ష్యానికి అనుగుణంగా, విద్యావిషయక, సామాజిక అభివృద్ధి అత్యధికంగా వుండే వాతావరణానికి అవసరమైన మద్దతునివ్వాలి.

*(v)* అంధులు, బధిరులు, రెండు వైకల్యాలు కలిగిన వారికి తగిన భాష, రీతులు, సాధనాల ద్వారా ఉత్తమ విద్య అందించబడేటట్లు చూడాలి.

*(vi)* పిల్లల చిన్నతనంలోనే వారు నేర్వడంలో గల నిర్దిష్ట వైకల్యాలను మొదట్లోనే గుర్తించి, వాటిని అధిగమించేలా తగిన బోధనా పద్ధతులు, ఇతర చర్యలను చేపట్టాలి.

*(vii)* వైకల్యం గల ప్రతి విద్యార్థి పొల్గొని, ప్రతి స్థాయిలో వారు ముందుకు వెళ్ళి తమ విద్యను పూర్తి చేసేలా పరిశీలిస్తూ పర్యవేక్షించాలి.

*(viii)* వైకల్యం గల పిల్లలకు, అధిక మద్దతు అవసరంగల పిల్లల సహాయకులకు వసతులు కల్పించాలి;

**మిళిత విద్యను మెరుగుపరచడం/ సులభతరం చేయుటకు నిర్దిష్ట చర్యలు**

**17.** సెక్షన్ 16కు చెందిన క్రింది అంశాలపై సంబంధిత ప్రభుత్వం, స్థానిక అధికార వ్యవస్థలు ఈ క్రింది విధమైన చర్యలు చేపట్టాలి :

(ఎ) వైకల్యం గల విద్యార్థులను గుర్తించి, వారి ప్రత్యేక అవసరాలను తెలుసుకొని, ఆఅవసరాలు యెంతవరకు తీర్చబడుతున్నాయో తెలుసుకునేందుకు బడికి వెళుతున్న పిల్లల గురించి సర్వే చేయాలి.
ఈ చట్టం అమలులోకి వచ్చిన తేదీ నుండి రెండు సంవత్సరములలో మొదటి సర్వే నిర్వహించాలి;

(బి) ఉపాధ్యాయుల శిక్షణకు అవసరమైనన్ని శిక్షణ సంస్థలను ఏర్పాటుచేయాలి;

(సి) సంజ్ఞల భాష, బ్రెయిలీ లిపిలో అర్హతగల, వైకల్యంగల ఉపాధ్యాయులతో, మానసిక వైకల్యం వున్న పిల్లలకు చదువు చెప్పడంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో సహా, శిక్షణనిచ్చి ఉపాధ్యాయులను నియమించాలి.

(డి) పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని స్థాయిలలో స్వీకృత విద్యకు ఊతమివ్వటానికి, నిపుణులైన ఉపాధ్యాయులకు, సిబ్బందికి శిక్షణనివ్వాలి.

(ఇ) పాఠశాల విద్యకు సంబంధించి అన్ని స్థాయిలలోను విద్యా సంస్థలకు మద్దతుగా, తగినన్ని వనరుల కేంద్రాలను స్థాపించాలి;

(ఎఫ్) మాట, భాష, వ్యక్తీకరణ వైకల్యం గల వ్యక్తుల అనుదిన వ్యక్తీకరణ అవసరాలను నెరవేర్చటానికిగాను, మనము మాట్లాడే భాషకు అనుబంధంగా బ్రెయిలీ, సంజ్ఞల భాష వంటి ప్రత్యామ్నాయ, సముచిత, సహాయక సాధనాల వినియోగాన్ని ప్రోత్సహించి, తద్వారా సమూహ సమాజ జీవనంలో వైకల్యంగల వ్యక్తులు పాలుపంచుకోవడమేకాక, తమవంతు పాత్ర నిర్వర్తిస్తారు.

(జి) కనీస వైకల్యం గల విద్యార్థులకు 18 సంవత్సరాలు వచ్చేంత వరకు వారికి సంబంధించిన పుస్తకాలు, శిక్షణా సామగ్రి, సముచిత సహాయక పరికరాలు ఉచితంగా అందించాలి;

(హెచ్) కనీస వైకల్యంగల విద్యార్థులకు అనుగుణంగా తగిన సందర్భాలలో ఉపకార వేతనాలు అందించాలి;

(ఐ) వైకల్యం గల విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు విద్యా ప్రణాళికలో, పరీక్షా వ్యవస్థలో అవసరమైన మార్పులు చేర్పులు చేయవలసి ఉంది; ప్రశ్నాపత్రాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు సమయాన్ని, లేఖకుడు (చెబితే రాసే వ్యక్తి) సౌకర్యం, ద్వితీయ, తృతీయ భాషలకు మినహాయింపు వంటి అదనపు

సౌకర్యాలు కల్పించాలి;

(జె) వైకల్యం గల వ్యక్తులు మరింత నేర్చుకోవటానికి, వారికి నేర్పించటానికి అవసరమైన పరిశోధనలను ప్రోత్సహించాలి;

(కె) అవసరమైన యితర చర్యలు కూడా చేపట్టాలి.

**18.** ఇతరులతో సమానంగా వయోజన విద్యలోను, కొనసాగే విద్యలోను వైకల్యం గల వ్యక్తులు తప్పక పాల్గొనే విధంగా ప్రోత్సహించి, పరిరక్షించే చర్యలను సంబంధిత/తగిన ప్రభుత్వము, స్థానిక అధికార వ్యవస్థ చేపట్టాలి.

## అధ్యాయం IV నైపుణ్య అభివృద్ధి, ఉపాధి

వృత్తి శిక్షణ, స్వయం ఉపాధి

**19.** (1) వైకల్యం గల వ్యక్తులకు పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రూపొందించి, వాటిలో రుణ సదుపాయాలు, వడ్డీపై రాయితీలు కల్పించి తద్వారా వారికి ఉద్యోగావకాశాలు, ప్రత్యేకంగా వారి కోసం ప్రత్యేక వృత్తి శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలను సంబంధిత ప్రభుత్వం ప్రోత్సహించాలి;

(2) సబ్ సెక్షన్ (1) పేర్కొన్న పథకాలు, కార్యక్రమాలు, ఈ క్రింది విధంగా ఉండాలి.

(ఎ) వైకల్యం గల వ్యక్తికి సమాజంలో ఉన్న అన్ని రకాల వృత్తి, నైపుణ్య శిక్షణ పథకాలు, కార్యక్రమాలలో ప్రవేశం కల్పించాలి;

(బి) వైకల్యం గల వ్యక్తి నిర్దిష్ట శిక్షణను పొందేందుకు తగినంత మద్దతు, సౌకర్యాలు పొందేలా చూడాలి.

(సి) వైకల్యంగల వ్యక్తులలో, అభివృద్ధిపరమైన, మేధోపరమైన, బహుళ వైకల్యాలు, ఆటిజం గలవారికి, ప్రత్యేక వృత్తి శిక్షణా కార్యక్రమాలు అమలుపరచాలి. మార్కెట్‌కు అనుసంధించాలి.

(డి) సూక్ష్మ రుణ సదుపాయం కల్పించి వడ్డీ రేటులలో రాయితీలు కల్పించాలి;

(ఇ) ఈ వైకల్యం గల వ్యక్తులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తుల ప్రత్యేక శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాల ప్రగతిపై సంపూర్ణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రూపొందిస్తూ ఉండాలి.

ఉద్యోగంలో వివక్ష చూపకుండుట

**20.** (1) ఉపాధికి సంబంధించి ఏ వైకల్యం గల వ్యక్తి పైనా, ప్రభుత్వ వ్యవస్థ ఎటువంటి వివక్షనూ చూపరాదు; ఈ సెక్షన్ ఆదేశించే విధులనుండి, ఏదైనా సంస్థలేదా వ్యవస్థలో, ప్రకటనద్వారా విధించిన షరతులనుబట్టి ఆ సంస్థలో చేయబడు పని స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత ప్రభుత్వం వైకల్యంగల వ్యక్తులు పాల్గొనడాన్ని మినహాయించవచ్చును.

(2) ప్రతి ప్రభుత్వ వ్యవస్థ లేదా సంస్థ, వైకల్యం గల ఉద్యోగులకు హేతుబద్ధమైన వసతిని, భౌతిక అడ్డంకులు లేని సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలి;

3) వైకల్యం కారణంగా వారికి రావలసిన ఎట్టి పదోన్నతిని గాని తిరస్కరించకూడదు.

4) ప్రభుత్వ కార్యాలయాలలో ఒక ఉద్యోగి తన సర్వీసు కాలంలో ప్రమాదవశాత్తు వైకల్యానికి గురైతే తన పదవిని రద్దు చేయడం కాని, హోదాను తగ్గించడం కాని చేయకూడదు. ఏదైనా ఉద్యోగి వైకల్యానికి గురైన

తరువాత ప్రస్తుతము చేస్తున్న ఉద్యోగానికి పనికిరాకుండా పోయిన పక్షంలో, అదే వేతన స్కేలు, సర్వీసు ప్రయోజనాలు కలిగిన మరొక ఉద్యోగానికి మార్చాలి; వైకల్యం పొందిన వ్యక్తిని వేరే ఉద్యోగంలో సర్దుబాటు చేయడం సాధ్యంకాని పక్షంలో అతనికి ప్రత్యేక స్థాయిని ఏర్పాటుచేసి, అతనికి తగిన మరో ఉద్యోగం దొరికే వరకు లేదా పదవీ విరమణ వయస్సు వచ్చే వరకు (రెండింటిలో ఏది ముందు జరిగితే, అప్పటివరకు) ఆ స్థాయిలోనే కొనసాగించాలి;

(5) వైకల్యం గల ఉద్యోగుల కొరకు ప్రభుత్వ నియమకాలు, బదిలీల కోసం సంబంధిత ప్రభుత్వం విధానాలను రూపొందించాలి.

సమాన అవకాశాల విధానం

21. (1) కేంద్ర ప్రభుత్వం విధించిన ప్రకారం ఈ అధ్యాయ నిర్దేశాలకు అనుగుణంగా, తీసుకోబోయే చర్యలు,ప్రతిపాదనల వివరాలతో కూడిన సమాన అవకాశాల విధానాన్ని కలిగి ఉన్నామన్న విషయాన్ని ప్రతి సంస్థ ప్రకటించాలి;

(2) ప్రతి సంస్థ ఈ విధాన ప్రతిని రాష్ట్ర కమిషనర్ లేదా ప్రధాన కమిషనర్ వద్ద రిజిస్టరు చేసుకోవలసి వుంది;

రికార్డుల నిర్వహణ

**22.** (1) ప్రతి సంస్థ వైకల్యం గల ఉద్యోగులకు సంబంధించిన రికార్డులను నిర్వహించవలసి ఉంది, అందులో వారికి కల్పించిన సౌకర్యాల వివరాలు, అవసరమైన యితర సమాచారంతో కూడిన వివరాలతో రికార్డులను, ఈ అధ్యాయం నిర్దేశించిన విధులకు అనుగుణంగా, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో నిర్వహించాలి.

(2) ప్రతి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లో వైకల్యం గల నిరుద్యోగుల జాబితాను పొందుపరచాలి;

(3) సబ్ సెక్షన్ (1) ప్రకారం తనిఖీకి వచ్చిన ప్రభుత్వంచే అధికారమివ్వబడిన అధికారులకు అన్ని పని వేళలలో తమ రికార్డులు అందుబాటులో ఉంచాలి;

ఫిర్యాదులు, సత్వర చర్యల అధికారి నియామకం

**23.** (1) సెక్షన్ 19 ప్రకారం ప్రతి ప్రభుత్వ సంస్థ, ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకునే అధికారిని నియమించాలి. ఇట్టి అధికారిని నియమించినట్లు ప్రధాన కమిషనర్‌కు లేదా రాష్ట్ర కమిషనర్‌కు తెలియపరచవలసి ఉంటుంది;

(2) సెక్షన్ 20 నిబంధనలను అనుసరించనందువల్ల బాధితుడైన వ్యక్తి ఫిర్యాదులుపై సత్వర చర్యల అధికారి వద్ద ఫిర్యాదు చేయవచ్చును. ఆ అధికారి ఆ అధికారి ఫిర్యాదుపై విచారణ జరిపి, ఆ సంస్థ దిద్దుబాటు చర్యలు చేపట్టే విధంగా, ఆ సంస్థతో వ్యవహారం జరుపుతారు.

(3) కేంద్ర ప్రభుత్వం సూచించిన నమూనాలో ఫిర్యాదులు నమోదు చేయబడివున్న రిజిస్టరును నిర్వహిస్తాడు. ప్రతి ఫిర్యాదు నమోదైన రెండు వారాలలోపు విచారణ జరుపబడుతుంది;

(4) బాధిత వ్యక్తి తాను చేసిన ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలపై అతను లేదా ఆమె సంతృప్తి చెందని పక్షంలో వైకల్య విషయంపై నియమించబడిన జిల్లా స్థాయి కమిటీకి అతడు లేదా ఆమె తన ఫిర్యాదును తీసుకొని వెళ్ళవచ్చును.

## అధ్యాయం V సామాజిక భద్రత, ఆరోగ్యం, పునరావాసం, వినోదం

సాంఘిక భద్రత

**24.** (1) సంబంధిత ప్రభుత్వము తన ఆర్థిక సామర్థ్యము,అభివృద్ధికి అనుగుణంగా వైకల్యం గల వ్యక్తులు తగిన జీవన ప్రమాణాలను కలిగి వ్యక్తిగతంగా కాని, సమాజంలో కాని, స్వతంత్రంగా

www.apdhhgoa.com


జీవించేందుకు వారి హక్కులను పరిరక్షిస్తూ, ప్రోత్సహించే పథకాలు, కార్య క్రమాలు చేపట్టాలి. ఇతరులకు ఇచ్చే పథకాలు, కార్యక్రమాల కంటె ఆ పథకాలు, కార్యక్రమాల క్రింద వైకల్యం గల వ్యక్తులకు ఇచ్చే సహాయం కనీసం 25 శాతం ఎక్కువగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి;

(2) సంబంధిత ప్రభుత్వం యిట్టి పథకాలు, కార్యక్రమాలను రూపొందించేటప్పుడు వైకల్యంలో, లింగంలో, వయస్సులో, ఆర్థిక సామాజిక స్థాయిలో వుండే భిన్నత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

(3) సబ్ సెక్షన్ (1) ప్రకారం పథకాల కేటాయింపు ఈ క్రింది విధంగా జరగాలి

(ఎ) మంచి జీవన ప్రమాణాలు కలిగిన అనగా భద్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు, సలహాలు వున్న కమ్యూనిటీ కేంద్రాలు వుండాలి.

(బి) కుటుంబం లేని, వదిలివేయబడిన, ఆశ్రయంగాని జీవనాధారంగాని లేని వైకల్యం గల పిల్లలతో సహా వ్యక్తులకు సౌకర్యాలు కల్పించాలి;

(సి) ప్రకృతి, భీభత్సాలు, మానవ తప్పిదాల వల్ల ఏర్పడే విపత్తులలోను, అల్లర్లు, ఘర్షణ జరిగే ప్రాంతాలలోను వారికి అండగా ఉండాలి;

(డి) వైకల్యం గల మహిళల జీవనోపాధికి, వారి పిల్లల పెంపకానికి తోడ్పాటు నివ్వాలి

(ఇ) నగర మురికివాడలలోను, గ్రామీణ ప్రాంతాలలోను వారి కోసం సురక్షిత త్రాగునీరు, తగిన, అందుబాటులో వుండే పారిశుధ్యాన్ని కల్పించాలి;

(ఎఫ్) ప్రకటించిన ఆదాయ పరిమితులలో వున్న వైకల్యం గల వ్యక్తులకు అవసరమైన పరికరాలు, మందులు, వైద్యపరీక్షా కేంద్రాలు, రోగ నిర్ధారణ కేంద్రాలు ఉచిత శస్త్రచికిత్స సౌకర్యాలు కల్పించాలి;

(జి) ఆదాయ పరిమితిలో గల వైకల్యంగల వ్యక్తులకు అంగవైకల్య పెన్షన్.

(హెచ్) ప్రత్యేక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రిజిస్ట్రేషన్ చేసుకొని రెండు సంవత్సరాల కాలపరిమితి పూర్తి అయిన వైకల్యం గల వ్యక్తులకు, అప్పటికి ఎటువంటి లాభదాయక ఉద్యోగం కల్పించని పక్షంలో, నిరుద్యోగ భృతిని కల్పించాలి;

(ఐ) భారీ మద్దతు అవసరమున్న వైకల్యం గల వ్యక్తులకు సంరక్షక అలవెన్సు మంజూరు చేయాలి;

(జె) ఉద్యోగుల ప్రభుత్వ బీమా పథకం, ప్రభుత్వం అందించే మరి ఏ యితర బీమా పథకాల కిందికిరాని పక్షంలో వైకల్యం గల వ్యక్తులకు సమగ్ర బీమా పథకం అమలుచేయాలి;

(కె) సంబంధిత ప్రభుత్వం అనవసరమైన భావించే ఏ యితర అంశాలైనా సరే!

**ఆరోగ్య సేవలు** **25.** (1) సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికార వ్యవస్థలు వైకల్యం గల వ్యక్తులకు అవసరమైన ఈ క్రింది చర్యలను చేపడతారు;

(ఎ) గ్రామీణ ప్రాంతాల పరిధిలో, ప్రకటించబడిన ఆదాయ పరిమితి గల వారికి ఉచిత ఆరోగ్య సేవలు;

(బి) ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల,యితర ఆరోగ్య సంస్థల, కేంద్రాల అన్ని విభాగాలలో భౌతిక అడ్డంకులులేని ప్రవేశానికి ఏర్పాటు;

(సి) వైద్య సేవలలో అనగా హాజరులోను, వైద్యములోను ప్రాధాన్యత.

(2) వైకల్యాలు నిరోధించేందుకు వైకల్యంగల వ్యక్తులకు వైద్య సేవలు అందించేందుకు, ప్రత్యేక పథకాలు,

సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికారిక వ్యవస్థలు చేపట్టవలసిన చర్యలు :

(ఎ) వైకల్యానికి దారితీసే కారణాలపై, పరిశోధన, పరీక్షలు, సర్వేలు నిర్వహించడం, నిర్వహణకు ఆదేశించడం ;

(బి) వైకల్యాన్ని నియంత్రించేందుకు వివిధ పద్ధతులను పెంపొందించడం ప్రోత్సహించడం.

(సి) కనీసం ఏడాదికి ఒకసారి పిల్లలందరిని క్షుణ్ణంగా పరిశీలించి, వైకల్యం పొందే ప్రమాదమున్న వారిని గుర్తించడం;

(డి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు కల్పించడం;

(ఇ) పరిశుభ్రత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం గురించి అవగాహనా సదస్సుల నిర్వహణకు, అవసరమైన సమాచార సరఫరాకు, ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహం;

(ఎఫ్) ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవం అనంతరం తల్లి, శిశువుల ఆరోగ్య సేవలకు తగిన చర్యలు చేపట్టడం;

(జి) అంగన్‌వాడి కేంద్రాలు మరియు వర్కర్లు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామస్థాయి వర్కర్లు ద్వారా ప్రజలలో పై విషయాలపై అవగాహన కల్పించడం;

(హెచ్) టివి, రేడియో, ఇతర ప్రసార సమాచార మాధ్యమాల ద్వారా వైకల్యానికి గల కారణాలను తెలుపుతూ అందుకు చేపట్టవలసిన నివారణ చర్యలపై ప్రజా బాహుళ్యానికి అవగాహన కల్పించాలి;

(ఐ) ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రమాదకర సమయాలలో ఆరోగ్య సేవలు అందించడం;

(జె) ప్రాణాపాయ సమయాలలో అత్యవసర వైద్యం, వైద్యసదుపాయాలు, యితర అత్యవసర సౌకర్యాలను అందించడం;

(కె) వైకల్యం గల మహిళలకు లైంగికపరమైన, పునరుత్పత్తిపరమైన ఆరోగ్యసేవలను ప్రత్యేకంగా అందించడం;

బీమా పథకాలు

**26.** సంబంధిత ప్రభుత్వం వైకల్యం గల ఉద్యోగులకు ప్రత్యేక ప్రకటనద్వారా బీమా పథకాలను రూపొందించాలి.

పునరావాసం

**27.** (1) వైకల్యం గల వ్యక్తులందరికీ సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికారిక వ్యవస్థలు వారి వారి ఆర్థిక సామర్థ్యం, అభివృద్ధిని బట్టి పునరావాస సేవలు, కార్యక్రమాలు, ప్రత్యేకించి ఆరోగ్య, విద్య, ఉపాధి రంగాలకు సంబంధించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని చేపట్టాలి.

(2) సబ్ సెక్షన్ (1) క్రిందికి వచ్చే లక్ష్యాల కోసం, సంబంధిత అధికారిక వ్యవస్థలు కలిసి ప్రభుత్వాలు, స్థానిక ప్రభుత్వేతర సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందించాలి;

(3) సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికారిక వ్యవస్థలు పునరావాస నియమాలను రూపొందించే సమయంలో, వైకల్యం గల వ్యక్తుల సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వేతర సంస్థలను తప్పక సంప్రదించాలి;

పరిశోధనా అభివృద్ధి

**28.** వైకల్యం గల వ్యక్తుల సాధికారతకు అవసరమైన, వసతి, పునరావాసాల నాణ్యతకు సంబంధించిన సమస్యలపైగాని, యితర సమస్యలపైగాని, పరిశోధనను, అభివృద్ధిని, వ్యక్తుల ద్వారాను, సంస్థల ద్వారాను, ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రవేశపెట్టాలి.

సంస్కృతి, వినోదం

**29.** సాంస్కృతిక, జీవనంలో వినోదం వంటి కార్యక్రమాలలో యితరులతో సమానంగా వైకల్యం గల వ్యక్తులు పాల్గొనే హక్కులను పెంపొందించేందుకు, కాపాడేందుకు సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక

ఆధికారిక వ్యవస్థలు అవసరమైన చర్యలు చేపట్టాలి. వాటిలో ఈ క్రింది విషయాలు ఉండాలి:-

(ఎ) వైకల్యం గల రచయితలు, కళాకారులు తమ ప్రతిభను, ఆసక్తులను చాటేందుకు మద్దతు, సహాయం, ప్రోత్సాహకాలు కల్పించడం;

(బి) వైకల్య చరిత్ర, ప్రదర్శనశాలను (మ్యూజియంను) ఏర్పాటుచేసి అందులో వైకల్యం గల వ్యక్తుల చారిత్రాత్మక విశేషాలు, అనుభూతులు, వ్యాఖ్యానాలను పొందుపరచాలి;

(సి) వైకల్యం గల వ్యక్తుల కొరకు కళలను అందుబాటులో ఉంచాలి;

(డి) వినోద కేంద్రాలు, ఇతర సంఘాల కార్యకలాపాలకు తోడ్పాటు;

(ఇ) విహారం, నృత్యం, కళల తరగతులు, ఇతర ప్రాంతాలకు శిబిరాలు, సాహస కృత్యాల వంటి కార్యకలపాలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తులు సాంస్కృతికం, కళలకు సంబంధించిన కోర్సులలో పాల్గొనేందుకు అనువుగా ఆ కోర్సులను తిరిగి పున:రూపొందించాలి.

(జి) వినోద కార్యక్రమాలలో చేరి వైకల్యం గల వ్యక్తులు పాల్గొనేందుకు అనువుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని, సహాయక పరికరాలను, సామగ్రిని రూపొందించడం;

(హెచ్) సంజ్ఞల భాషతోను, ఆ భాష అనువాదంతోను, సబ్ టైటిల్స్‌తోను టివి కార్యక్రమాలు రూపొందించడం ద్వారా, బధిరులు వాటిలో పాల్గొనేటట్లు చూడటం.

**క్రీడా కార్యక్రమాలు**

**30.** (1) వైకల్యం గల వ్యక్తులు క్రీడా కార్యక్రమాలలో ప్రభావభరితంగా పాల్గొనే విధంగా సంబంధిత ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి;

(2) వైకల్యం గల వ్యక్తులు క్రీడలలో పాల్గొనే హక్కును సముచితంగా గుర్తించి, తమ క్రీడా ప్రోత్సాహ, క్రీడా అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలలో వైకల్యం గల వ్యక్తుల భాగస్వామ్యానికి తగిన సౌకర్యాలను క్రీడా ప్రాధికార సంస్థలు, క్రీడాధికారులు కల్పించాలి.

(3) సబ్ సెక్షన్ (1) మరియు (2)లోని నిబంధనల పట్ల యెటువంటి నిర్లక్ష్యభావం లేకుండా సంబంధితక్రీడా సంస్థలు క్రింది చర్యలు చేపట్టాలి;

(ఎ) వైకల్యం గల వ్యక్తులకు అన్ని క్రీడలలో అవకాశము, ప్రవేశము, భాగస్వామ్యము వుండే విధంగా వారికి కోర్సులను, కార్యక్రమాలను పున:రూపొందించాలి;

(బి) వైకల్యం గల వ్యక్తుల కోసం అన్ని క్రీడా కార్యక్రమాలకు సంబంధించిన వసతులను (స్థల-భవన-సామగ్రి), సౌకర్యాలను పున:రూపొందించాలి;

(సి) వైకల్యం గల వ్యక్తులందరి క్రీడా కార్యక్రమాలలో, వారి దాగియున్న ప్రతిభను, ప్రస్తుత ప్రతిభను, సామర్థ్యం, కౌశలాన్ని వృద్ధి చేసే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించాలి;

(డి) వైకల్యం గల వ్యక్తులు అన్ని క్రీడాంశాలలో ప్రభావభరితంగా పాల్గొనేందుకు పంచేంద్రియ జ్ఞాన సముపార్జనా నిత్యావసర వసతులను, రూపకాలను వారికి అందించాలి;

(ఇ) వైకల్యం గల వ్యక్తుల శిక్షణ కోసం అవసరమైనకళా, క్రీడా సౌకర్యాల కల్పనకు, అభివృద్ధికి నిధులు సమకూర్చాలి.

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తులకు వారి వారి వైకల్యాన్ని బట్టి క్రీడలను నిర్వహించి ప్రోత్సహించి, అట్టి క్రీడలలో పాల్గొన్నవారిని, గెలిచిన వారిని బహుమతులతో సత్కరించే ఏర్పాట్లు చేయాలి.

## అధ్యాయం VI కనీస వైకల్యం గల వ్యక్తులకు ప్రత్యేక నిబంధనలు

కనీస వైకల్యం గల పిల్లలకు ఉచిత విద్య

**31.** (1) పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009లో ఏమి ఉన్నప్పటికీ, 6సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు కనీస వైకల్యం గల బాల బాలికలకు తమ సమీప పాఠశాలలోగాని, ప్రత్యేక పాఠశాలలోగాని వారి అభీష్టం మేరకు ఉచిత విద్యను పొందే హక్కు ఉంది.

(2) కనీస వైకల్యం గల ప్రతి బాల బాలికలకు 18 సంవత్సరాలు వయస్సు వచ్చేంత వరకు ఉచిత విద్య పొందేందుకు తగిన వాతావరణాన్ని తప్పక కల్పించాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక ఆధికారిక వ్యవస్థలకు ఉంది;

ఉన్నతవిద్యా సంస్థలలో రిజర్వేషన్లు

**32.** (1) కనీస వైకల్యం గల విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలలోను, ప్రభుత్వ నిధులు వచ్చే ప్రతి ఇతర ఉన్నత విద్యా సంస్థలలోను, 5శాతం సీట్లను తప్పక కేటాయించాలి;

(2) ఉన్నత విద్యా సంస్థలలో కనీస వైకల్యం గల విద్యార్థుల ప్రవేశం కొరకు వారి వయస్సు 5 సంవత్సరాల వరకు సడలించాలి;

రిజర్వు ఉద్యోగాల గుర్తింపు

**33.** సంబంధిత ప్రభుత్వం క్రింది విధంగా చేస్తుంది:

*(i)* సెక్షన్ 34 నిబంధనల ప్రకారం కనీస వైకల్యం గల వ్యక్తుల కొరకు వారి వైకల్యాన్ని బట్టి కేటాయించిన రిజర్వు పోస్టులను ఆయా సంస్థలలో గుర్తించుట;

*(ii)* కనీస వైకల్యం గల వ్యక్తుల ప్రాతినిధ్యంతో రిజర్వు ఉద్యోగాల గుర్తింపు కొరకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయుట.

*(iii)* గుర్తించిన ఉద్యోగాలపై 3 సంవత్సరాల వ్యవధి మించకుండా, సమీక్ష జరుపుతూ వుండుట.

రిజర్వేషన్లు

**34.** ప్రతి సంబంధిత ప్రభుత్వము, ప్రతి ప్రభుత్వ సంస్థలలో ప్రతి క్యాడర్ గ్రూపు పోస్టులకు ఉన్న ఖాళీలలో కనీసం 4 శాతాన్ని కనీస వైకల్యం గల వ్యక్తులకు కేటాయించాలి. అందులో క్లాజు (ఎ), (బి) మరియు (సి) కేటగిరీలకు చెందిన వైకల్యం గల వ్యక్తులకు ఒక్కొక్క కేటగిరీకి ఒక శాతం, క్లాజు (డి) మరియు (ఇ) కేటగిరీలకు ఒక శాతం కేటాయింపులు జరగాలి; ఆ క్లాజులు ఏవనగా

(ఎ) అంధత్వం, తక్కువ కనుచూపు కలవారు;

(బి) బధిరులు, వినికిడి లోపంగలవారు;

(సి) శారీరక పక్షవాతం (కదలిక వైకల్యం), నయమైన కుష్టు వ్యాధి గ్రస్తులు, మరుగుజ్జులు, యాసిడ్ దాడి బాధితులు, కండరాల పక్షవాతం, కండరాల వైకల్యంగల వారు,

(డి) ఆటిజం, మేథో వైకల్యం (ఇంటెలెక్చ్యుల్ డిజేబిలిటి), నిర్దిష్ట అభ్యసన వైకల్యం (స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటి), మనోవ్యాధి;

(ఇ) క్లాజు (ఎ) నుండి (డి) వరకు గల వారిలో వినికిడి–అంధత్వ లోపాలు రెండూ కలిగిన వారితో పాటు పలు

వైకల్యాలుగల వ్యక్తులు, కాలానుగుణంగా సంబంధిత ప్రభుత్వాలు విడుదల చేసే ఆదేశాల మేరకు ఉద్యోగాలలో పదోన్నతి కల్పించాలి; ఈ సెక్షన్ నిబంధనల నుండి మినహాయింపు పొందాలంటే, సంబంధిత ప్రభుత్వము, ప్రధాన కమిషనర్ లేదా రాష్ట్ర కమిషనర్‌ను సంప్రదించి, ఆయా ప్రభుత్వ సంస్థలలో చేయబడే పని స్వభావాన్ని పరిగణనలోకి తీసుకొని, తమ ప్రకటనలలో ఆ పనుల రకాలపై చేసే నిర్దిష్ట ప్రకటనను బట్టి మాత్రమే మినహాయింపునివ్వాలి.

(2) ఏదైనా ప్రభుత్వ సంస్థ ఖాళీలను పూర్తి చేయవలసిన సంవత్సరంలో కనీస వైకల్యంగల వ్యక్తులు, వారికి కేటాయించిన ఉద్యోగానికి లభించని పక్షంలో కాని, లేక ఇతర కారణాల చేత కాని యితరులతో పూరించకుడదు. ఆ ఖాళీని తర్వాత రిక్రూట్ చేయవలసిన సంవత్సరంలోనైనా పూర్తి చేయాలి. ఆ తదుపరి ఏడాది కూడా తగిన అభ్యర్థి లభ్యం కాకపోతే, ఇతర నాలుగు కేటగిరీలకు చెందిన వైకల్యం గల వ్యక్తులతో పూర్తి చేయాలి. అయినప్పటికీ ఆ సంవత్సరంలో కూడా తగిన వైకల్యం గల ఏ అభ్యర్థులూ లేనిపక్షంలో ఇతర అభ్యర్థులతో ఖాళీని పూరించవచ్చును.

ఏదైనా ఒక ప్రభుత్వ సంస్థలోని ఒక ఉద్యోగాన్ని ఆ కేటగిరీకి చెందిన వికలాంగ అభ్యర్థులు చేయలేని పక్షంలో ఆ ఉద్యోగాన్ని ఇతర నాలుగు కేటగిరీలకు చెందిన యితర వైకల్యం గల అభ్యర్థులకు ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతితో కేటాయించవచ్చును.

(3) కనీస వైకల్యం గల వ్యక్తులకు ఉద్యోగ వయోపరిమితి సడలింపు విషయంలో సంబంధిత ప్రభుత్వం తాను యుక్తమని భావించిన వయో పరిమితి సడలింపును ప్రకటన ద్వారా చేయవచ్చును.

**ప్రైవేటు సెక్టార్ ఉద్యోగులకు ప్రోత్సాహాలు**

**35.** ప్రైవేటు సంస్థలలో కనీస వైకల్యం గల వ్యక్తులకు కనీసం 5 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు గాను సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికారిక వ్యవస్థలు వారి వారి ఆర్థిక సామర్థ్యం, అభివృద్ధికి అనుగుణంగా ఆ ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పించాలి;

**ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి**

**36.** కేంద్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా ప్రతిపాదించిన ప్రకారం ప్రతిపాదించిన తేదీ నుండి ప్రతి సంస్థ యజమాని కనీస వైకల్యం గల వ్యక్తులకు కేటాయించిన ఖాళీల భర్తీల వివరాలను ప్రకటించవలసి ఉంది. ఆ విధంగా ఏర్పడిన, ఏర్పడబోవు ఖాళీల వివరాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి సమర్పించవలసి యుంటుంది. ఆపై ఆ సంస్థ ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి విడుదల చేసిన వివరాల ప్రకారం నియామకాలు చేయాలి.

**ప్రత్యేక పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు**

**37.** కనీస వైకల్యం గల వ్యక్తులకు సంబంధించిన పథకాల వివరాలను సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక ఆధికారిక వ్యవస్థలు నోటిఫికేషన్ ద్వారా విడుదల చేస్తాయి:

(ఏ) కనీస వైకల్యం గల వ్యక్తులకువ్యవసాయ భూములు, యింటి స్థలాల, నిర్మాణ కేటాయింపులు, వర్తించే అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, వైకల్యం గల మహిళలకు సముచిత ప్రాధాన్యతనివ్వాలి.

(బి) పేదరిక నిర్మూలన వంటి వివిధ అభివృద్ధి పథకాలలో 5 శాతం రిజర్వేషన్, కనీస వైకల్యం గల మహిళలకు ప్రాధాన్యత యివ్వాలి;

(సి) గృహ నిర్మాణం, ఆశ్రయాలు, వృత్తి కేంద్రాల ఏర్పాటు, వ్యాపారం, సంస్థల ఏర్పాటు, వినోద కేంద్రాలు,

ఉత్పత్తి ఏర్పాటు వంటి వాటికి తగ్గింపు ధరలతో జరిగే భూకేటాయింపులతో 5 శాతం రిజర్వేషన్ యివ్వాలి;

## అధ్యాయం VII అధిక మద్దతు అవసరమున్న వైకల్యం గల వ్యక్తులకు ప్రత్యేక రాయితీలు

అధిక మద్దతు, అవసరమైన వైకల్యం గల వ్యక్తులు, ప్రత్యేక రాయితీలు

**38.** (1) అధిక మద్దతు అవసరముందని భావించే కనీస వైకల్యం గల వ్యక్తులు, లేదా వారి పక్షాన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ, సంబంధిత ప్రభుత్వం నిర్దేశించిన అధికారికిఅట్టి మద్దతుకోసం నివేదించవచ్చును అర్జీ పెట్టుకోవచ్చును.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం వినతి పత్రం అందిన తరువాత ఆ అధికారి కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బోర్డు సభ్యులకు ఆ పత్రాన్ని పంపిస్తారు.

(3) సమన్వయ బోర్డు ఆ వినతి పత్రాన్ని సబ్ సెక్షన్ (1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో పరిశీలన జరిపి భారీ మద్దతు అవసరాన్ని గుర్తించి, ఆ మద్దతు స్వభావాన్ని గురించి సంబంధిత అధికారులకు నివేదిక పంపుతారు.

(4) సబ్ సెక్షన్ (3) ప్రకారం నివేదిక అందుకున్న అధికారులు నివేదికకు అనుగుణంగాను, సంబంధిత ప్రభుత్వ ఆదేశాలు, పథకాల ప్రకారంగాను, ఆ మద్దతును అందజేయటానికి చర్యలు తీసుకుంటారు.

## అధ్యాయం VIII సంబంధిత/తగిన ప్రభుత్వాల విధులు, బాధ్యతలు

అవగాహనా ప్రచారం

**39.** (1) వైకల్యం గల వ్యక్తులకు ఈ చట్ట ప్రకారం వారి హక్కులు పరిరక్షించేందుకుగాను, సంబంధిత ప్రభుత్వాలు, ప్రధాన కమిషనర్ లేదా రాష్ట్ర కమిషనర్లను సంప్రదించి అవగాహన సదస్సులు, చైతన్య కార్యక్రమాలు జరిపి, ప్రోత్సహించి, ముందుకు తీసుకుపోవాలి.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం నిర్దేశించిన విధంగా ప్రచారాలు కార్యక్రమాలు ఈ క్రింది విషయాలను కలిగి వుండాలి.

(ఎ) స్వీకారం, సహనం, సహానుభూతి, వైవిధ్యం పట్ల గౌరవం అనే విలువలను పెంపొందించుట.

(బి) వైకల్యం గల వ్యక్తుల నైపుణ్యాలు, విశిష్టతలు, సామర్థ్యాలు, మరియు శ్రామిక జనావళి, శ్రామిక అమ్మకాలు,వృత్తిగత వేతనాలు వంటి విషయాలలో భాగస్వామ్యము– వీటన్నిటికీ ముందస్తుగా గుర్తింపు.

(సి) కుటుంబ జీవితం, బంధుత్వాలు, పిల్లలను కనడం, వారిని పోషంచడం వంటి అన్ని విషయాలలో వైకల్యంగల వ్యక్తులు చేసే నిర్ణయాలపట్ల గౌరవాన్ని నేర్పించుట;

(డి) పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాలు, వృత్తిగత శిక్షణా సంస్థలలో– వీటన్నిటిలో ఉత్తేజపరిచే, చైతన్య పరచే విధంగా అంగవైకల్యం అనే మానవస్థితి పట్ల, వైకల్యం గల వ్యక్తుల హక్కులపట్ల సరైన ధోరణి, సానుభూతితో కూడిన అవగాహనను కలుగజేయుట.

(ఇ) వైకల్యం కలిగించే పరిస్థితులపై, వైకల్యం గల వ్యక్తుల హక్కులపై, యజమానులు, అధికారులు, తోటి ఉద్యోగస్థులకు సరైన ధోరణి, సానుభూతితో కూడిన అవగాహనను కలుగజేయుట.

(ఎఫ్) విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల పాఠ్యాంశాలలో వైకల్యం గల వ్యక్తుల హక్కులను చేర్చునట్లు

చూచుట.

అందుబాటు **40.** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని భౌతిక వాతావరణంలో, రవాణా వ్యవస్థలో, సమచార–భావ వ్యక్తీకరణ వ్యవస్థలో వీటన్నిటిలో సముచిత సాంకేతిక పరిజ్ఞానము– విధానాలతో కూడిన అందు బాటు ప్రమాణాలు, వైకల్యం గల వ్యక్తులకు ఉండే విధంగా, ప్రత్యేక నిబంధనలను, ప్రధాన కమిషనర్ తో సంప్రదించి, కేంద్ర ప్రభుత్వం విధించాలి;

రవాణాలో సౌకర్యవంతం **41.** (1) సంబంధిత ప్రభుత్వాలు ఈ క్రింది చర్యలను చేపట్టాలి.

(ఏ) బస్ స్టాపులు, రైల్వేస్టేషన్‌లు, విమానాశ్రయాలలో వాహన నిలుపుదల స్థలాలు, టాయిలెట్లు, టిక్కెట్టు కౌంటర్‌లు, టిక్కెటింగ్ యంత్రాలు వీటన్నిటిలో వైకల్యం గల వ్యక్తులకు చేసే ఏర్పాట్లు, అందుబాటు ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

(బి) భారీ నిర్మాణ మార్పులు లేకుండానే, ఆర్థికంగా అనుకూల రీతిలోనే, వైకల్యం గల వ్యక్తులకు సురక్షితము, సౌకర్యవంతముగా ఉండే విధంగా, సాంకేతిక సాధ్యాసాధ్యాలను ఆలోచించి, పాత రవాణ సాధనాలలో అనుకూల మార్పులు చేయడంతో పాటు అన్ని రవాణ సాధనాల నిర్మాణ.రూపొందించిన ప్రమాణాలను వారికి అందుబాటులో ఉండే విధంగా మార్చాలి.

(సి) వైకల్యం గల వ్యక్తుల కదలికలకు అనుకూలంగా వుండే రహదారులు.

(2) ఈ క్రింది వసతుల రూపంలో, సంబంధిత తగిన ప్రభుత్వము, వైకల్యం గల వ్యక్తుల వ్యక్తిగత కదలిక సరసమైన ధరలకు అందుబాటులో వుండే విధంగా పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి.

(ఏ) రాయితీలు, ప్రోత్సాహకాలు.

(బి) వాహనాల నిర్మాణంలో మార్పులు.

(సి) వ్యక్తిగత కదలికకు సహాయం

సమాచార భావ వ్యక్తీకరణ పరిజ్ఞానపు అందుబాటు **42.** సంబంధిత ప్రభుత్వాలు ఈ క్రింది చర్యలు, తీసుకోవాలి.

(*i*) శ్రవణ, ముద్రణ, ఎలక్ట్రానిక్ మీడియాలలోని విషయమంతా, వైకల్యం గల వ్యక్తులకు అందుబాటులో ఉండే నమూనాలలో వుండాలి.

(*ii*) శ్రవణ వర్ణన, సంజ్ఞభాష వ్యాఖ్యానం, పెద్దశీర్షికల సౌకర్యాలను కల్పించి తద్వారా వ్యక్తులకు ఎలక్ట్రానిక్ మీడియాను అందుబాటులో ఉంచాలి;

(*iii*) అనుదినము ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు, పరికరాలు సార్వత్రిక నిర్మాణము అందుబాటులో ఉండాలి;

నిత్యవసర వస్తువులు **43.** వైకల్యం గల వ్యక్తులు సామాన్యంగా వినియోగించే వినిమయ వస్తువులు, వాటి అనుబంధ సామగ్రిని, సార్వత్రిక నిర్మాణము ఉండేటట్లు ఉత్పత్తి చేసి, పంపిణీ చేసి, అభివృద్ధి చేసే విధంగా సంబంధిత ప్రభుత్వము చర్యలను చేపట్టాలి;

అందుబాటు నియమాలు తప్పనిసరి **44.** (1) సెక్షన్ 40 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా ఏ భవన నిర్మాణ ప్రణాళికా లేని యెడల, ఆ నిర్మాణానికి ఏ సంస్థకూ అనుమతి యివ్వబడదు.

www.apdhhgoa.com



(2) కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల మేరకు భవన నిర్మాణం లేని పక్షంలో, ఆ భవనాలకుగల ఏ సంస్థకైనా, నిర్మాణ పూర్తి సర్టిఫికెట్‌గాని, ప్రవేశ అనుమతి సర్టిఫికెట్‌గాని జారీ చేయబడదు;

ఉన్నభవన, ఆవరణ సముదాయాలలో అందుబాటుకు అనుగుణ మార్పులకు కాల పరిమితి

**45.** (1) కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల అనుగుణంగా నోటిఫికేషన్ వెలువడిన 5సంవత్సరాలు మించకముందే, ఆ ప్రభుత్వ భవనాలు, వైకల్యం గల వ్యక్తుల అందుబాటుకు అనుగుణమైన మార్పులు చేపట్టాలి. ఏవైనా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిబంధనలకు అనుగుణమైన మార్పులు చేయటానికి, యితర ప్రమాణాలను పాటించడానికి సంసిద్ధతలో వెనుకబడి వుంటే, అట్టి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర యదార్ధ పరిస్థితిని బట్టి, గడువు పొడిగించవచ్చును.

(2) సంబంధిత ప్రభుత్వాలు, స్థానిక అధికారిక వ్యవస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, రైల్వే స్టేషన్‌లు, బస్‌స్టాపులు వంటి అత్యవసర సేవలలో తమ భవనాలు, స్థలాలలో అందుబాటు ఏర్పాట్లను చేయటానికి, ప్రాధాన్యతాక్రమంలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి బహిరంగపరచాలి.

సేవాప్రదాతల అందుబాటు ఏర్పాట్లకు కాల పరిమితి

**46.** సెక్షన్ 40 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అందుబాటు ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా, ఆ నిబంధనలు ప్రకటించిన రెండు సంవత్సరముల లోపల, ప్రభుత్వ లేదా ప్రైవేటు సేవా ప్రదాతలు తమ సేవలను అందించాలి.

పై నిబంధనల ప్రకారమే, ప్రధాన కమిషనర్ సలహాలతో, కొన్ని రకాల సేవలు అందించటానికి, కేంద్ర ప్రభుత్వం గడువు పొడిగించవచ్చును.

మానవ వనరుల అభివృద్ధి

**47.** (1) భారత పునరావాస కౌన్సిల్ చట్టం, 1992 ప్రకారం ఏర్పరచబడిన భారత పునరావాస కౌన్సిల్ అధికారాలు, విధులపట్ల వ్యతిరేకత లేకుండానే సంబంధిత ప్రభుత్వము, ఈ చట్టపు లక్ష్యాల కోసం మానవ వనరులను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తుంది.

(ఎ) పంచాయితీరాజ్ సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, పోలీసు అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులకు, వైకల్యం గల వ్యక్తుల హక్కులపై శిక్షణను వారి అన్ని శిక్షణా కార్యక్రమాలు, కోర్సులలో తప్పనిసరి చేయాలి.

(బి) పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో వైకల్యంపై ఒక పాఠ్యాంశాన్ని చేర్చి, ఉపాధ్యాయులు, వైద్యులు, నర్సులు, మెడికల్ సహాయ సిబ్బంది, సాంఘిక సంక్షేమ అధికారులు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆశా వర్కర్లు, అంగనవాడీ వర్కర్లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, ఇతర వృత్తిగత ఉద్యోగులు, సామాజిక కార్యకర్తల శిక్షణలో కూడా యిదే అంశాన్ని తప్పక చేర్చాలి.

(సి) స్వతంత్ర జీవితం, సామాజిక సంబంధాలు, అనే అంశాలపై శిక్షణతో కూడిన సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను కుటుంబాలకు, సమాజంలోని సభ్యులకు, ఇతర పాత్రధారులకు చేపట్టి, సంరక్షణ (కేర్) అందించేవారు సంరక్షణనను, సేవలను అందించే విధానంపై కూడా శిక్షణనివ్వాలి.

(డి) వైకల్యం గల వ్యక్తులకు స్వతంత్ర శిక్షణతో పాటు, సామాజిక సంబంధాల నిర్మాణం, పరస్పర తోడ్పాటు, గౌరవం ఇచ్చిపుచ్చుకొనేలా చూడాలి.

(ఇ) క్రీడలు, ఆటలు, సాహస కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టితో క్రీడా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి;

(ఎఫ్) అవసరమైన యితర సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి;

(2) అన్ని విశ్వవిద్యాలయాలలో వైకల్యంపై బోధనలు, పరిశోధనలు జరిపించాలి. అంతేకాకుండా అందుకు సంబంధించిన విషయాలపై అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

(3) సబ్ సెక్షన్ (1) నిర్దేశించే విధులను నెరవేర్చటానికి, ఈ చట్టం క్రిందికి వచ్చే వివిధ బాధ్యతలను నెరవేర్చే తగిన వ్యక్తులకు, నియామకాలు,ప్రవేశ శిక్షణ, సహానుభూతితో, కూడిన అవగాహన, మానసిక అవగాహన, శిక్షణను యివ్వటానికి, సంబంధిత ప్రభుత్వము, ప్రతి 5 సంవత్సరాలకు అవసర ఆధారిత విశ్లేషణ జరిపి, తగిన ప్రణాళికలను రచించాలి.

**సామాజిక ఆడిట్**

**48.** వైకల్యం గల వ్యక్తులకు సంబంధించిన అన్ని పథకాలు,కార్యక్రమాలపై సంబంధిత ప్రభుత్వం సామాజిక ఆడిట్ చేసేందుకు చర్యలు చేపట్టాలి. తద్వారా వారికి పథకాలు,కార్యక్రమాలు వైకల్యం గల వ్యక్తులపై ఎటువంటి వ్యతిరేక ఫలితం ప్రభావం లేకుండాను, వారి అవసరాలు ఆదరణకు అనుగుణంగా ఉన్నవా లేదా అని ఈ ఆడిట్ నిగ్గు తేల్చాలి.

## అధ్యాయం IX

## వైకల్యం గల వ్యక్తుల కోసం పనిచేసే సంస్థల రిజిస్ట్రేషన్, ఆ సంస్థలకు నిధులు

**సమర్థ అధికారి**

**49.** ఈ అధ్యాయ లక్ష్యాలకు సంబంధించి సమర్థులని భావించినవారిని సమర్థ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

**రిజిస్ట్రేషన్**

**50.** ఈ చట్టం అన్యథా ఆదేశిస్తే తప్ప, ఏ వ్యక్తిగాని, సమర్థ అధికారిచే రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం (సర్టిఫికెట్) పొందితే తప్ప, వైకల్యం గల వ్యక్తుల కోసం సంస్థను స్థాపించడంగాని, నడపడంగాని, చేయరాదు.

1987 మానసిక ఆరోగ్య చట్టంలోని సెక్షన్ 8 క్రింద, లేదా ప్రస్తుతానికి అమలులో వున్న వేరే ఏదైనా చట్టం క్రింద, చెల్లుబాటు అయ్యే లైసెన్సు కలిగివున్న యెడల, మానసిక రుగ్మతగల వ్యక్తుల సేవ కొరకు పనిచేసే ఏ సంస్థ అయినా ఈ చట్టం క్రింద రిజిష్టర్ కావలసిన అవసరం లేదు.

**రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం**

**51.** (1) రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు కోసం సమర్థ అధికారికి దరఖాస్తు చేసుకునే వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో లేక నమూనాను అనుసరించి దాఖలుచేయాలి;

(2) సబ్ సెక్షన్ (1) అనుగుణంగా దరఖాస్తు తీసుకొని, అవసరమని భావించే విచారణ జరిపి, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుదారుడుఅన్నింటిని పొందుపరచాడని నిర్ధారించుకొని, అర్హుడని నిర్ధారించుకొని, సంతృప్తి చెందన మీదట, దరఖాస్తు అందుకున్న 90 రోజులలోపు రిజిస్ట్రేషన్ సర్టిఫికెటును సమర్థ అధికారి జారీచేయడం జరుగుతుంది. సంతృప్తి చెందని పక్షంలో, సమర్థ అధికారి, ఆ దరఖాస్తును నిరాకరిస్తున్నట్లు ఆదేశాలు జారీచేయడం జరుగుతుంది. అధికారి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరును తిరస్కరించే పక్షంలో, సమర్థ అధికారి, తిరస్కరణ ఆదేశాలను జారీ చేసేముందు, దరఖాస్తుదారునికి తన అభిప్రాయం చెప్పుకునే సరైన అవకాశం కల్పించాలి. సర్టిఫికెట్ మంజూరును తిరస్కరించే ఆదేశాలను దరఖాస్తుదారునికి రాతపూర్వకంగా తెలియజేయాలి.

(3) సబ్ సెక్షన్ (2) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా సదుపాయాలు,

www.apdhhgoa.com



ప్రమాణాలు కల్పించే స్థితిలో దరఖాస్తు చేసుకున్న సంస్థ వుంటే తప్ప, ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు చేయబడదు.

4. సబ్ సెక్షన్ (2) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు ఈ క్రింది విధంగా వుంటుంది:-

(ఎ) సెక్షన్ 52 ప్రకారం రిజిస్ట్రేషన్ రద్దు చేయని పక్షంలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కాల వ్యవధి వరకు అమలులో ఉంటుంది.

(బి) కాలానుగుణంగా రెన్యూవల్ చేసుకోవలసి ఉంది;

(సి) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షరతుల ప్రకారంగాను, నమూనాకు అనుగుణంగాను రిజిస్ట్రేషన్ ఉంటుంది.

(5) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యూవల్ చేసుకోవాలంటే, ప్రస్తుత రిజిస్ట్రేషన్ రద్దు కావటానికి 60 రోజుల ముందే రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలి;

(6) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రతిని అందరికీ కనిపించే బహిరంగ ప్రదేశంలో ప్రదర్శించవలసి యుంటుంది.;

(7) సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ (5) ప్రకారం వచ్చే ప్రతి దరఖాస్తు వ్యవహారాన్నీ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కాల వ్యవధిలో సమర్ధ అధికారి తీర్మానించవలసియుంటుంది.

**రిజిస్ట్రేషన్ రద్దు**

**52.** (1) సెక్షన్ 51లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం మంజూరు చేయడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ విషయమై సంబంధిత అధికారికి ఏవైనా క్రింది కారణాలు వున్నట్లు నమ్మకంగా తెలిసినట్లైతే, ఈ క్రింది చర్యలు ఆ అధికారి తీసుకుంటారు:-

(ఎ) రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు, లేదా రెన్యూవల్ కోసం చేసుకున్న దరఖాస్తులో తెలియజేసిన సమాచారం తప్పుగా లేదా అవాస్తవంగా ప్రకటించిన పక్షంలో;

(బి) రిజిస్ట్రేషన్ మంజూరు సమయంలో నిర్దేశించిన నిబంధనలను, షరతులను ఉల్లంఘించడం లేదా ఉల్లంఘనకు కారణమైతే;

విచారణ జరిపిన తరువాత, పైన చెప్పిన విషయాలేవైనా జరిగినట్లు నిర్ధారణకు వస్తే సర్టిఫికెట్‌ను రద్దుచేయవచ్చును.

అయితే, సర్టిఫికెట్ పొందిన వారు, తమ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ఎందుకు రద్దు చేయకూడదో, కారణాలు చెప్పుకోవటానికి అవకాశమిచ్చేంతవరకు, ఆ రద్దు ఆదేశాలు జారీ చేయకూడదు.

(2) సబ్ సెక్షన్ (1) కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రద్దు చేయబడిన నాటి నుండి ఆ సంస్థ తన ఉనికిని కోల్పోతుంది.

సెక్షన్ 53 క్రింద తమ రిజిస్ట్రేషన్ రద్దు విషయమై, అప్పీలు చేసుకుంటే తప్ప, ఆ సంస్థ తన ఉనికిని కోల్పోతుంది.

(ఎ) అప్పీలుచేసుకునేందుకు విధించిన గడువులోపల, వెంటనే అప్పీలుచేయని యెడల; లేదా

(బి) అప్పీలు చేసుకొన్నప్పటికీ, అప్పీలు చేసుకున్న తేదీ నుండి రద్దు ఆదేశాన్ని ధ్రువీకరించిన యెడల, రద్దు చేయబడిన సంస్థలు తమ ఉనికిని కోల్పోతాయి.

(3) ఒక సంస్థ రిజిస్ట్రేషన్ రద్దు అయిన పక్షంలో ఆ సంస్థలో ఆశ్రయం పొందిన వైకల్యం గల వ్యక్తి విషయంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోబడవచ్చును.

(ఎ) ఆ వైకల్యం గల వ్యక్తిని తల్లిదండ్రులకు గాని, భార్యకు లేదా భర్తకు, లేదా చట్టబద్ధమైన సంరక్షకునికి అప్పగించడం;

(బి) సమర్ధ అధికారులు నిర్ణయించిన మరొక సంస్థకు బదిలీ చేయడం;

(4) ఈ చట్టప్రకారం రిజిస్ట్రేషన్ రద్దు అయిన ప్రతి సంస్థ తమకు జారీ చేయబడిన సర్టిఫికెట్‌ను వెంటనే సమర్ధ అధికారులకు అప్పగించాలి;

**అప్పీలు**

**53.** (1) సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ మంజూరును తిరస్కరించడం గురించి, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రద్దు చేయడం గురించి ఆక్షేపణలున్న పక్షంలో బాధితులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కాలవ్యవధిలోపల అట్టి తిరస్కరణ లేదా రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అప్పెలెట్ అధికారికి అప్పీలు చేయవచ్చును.

(2) ఆ అప్పీలుపై సదరు అప్పెలెట్ అధికారిదే తుది తీర్పు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు చట్టం వర్తింపదు**

**54.** వైకల్యంగల వ్యక్తుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థాపించి నిర్వహించే సంస్థలకు ఈ అధ్యాయం అంశాలు వర్తించవు;

**రిజిస్టర్డ్ సంస్థలకు ఆర్థిక సహాయం**

**55.** ఈ చట్టంలోని నిర్దేశించిన విషయాల ప్రకారం, సంబంధిత ప్రభుత్వము తమ ఆర్థికస్తోమతకు, అభివృద్ధికి అనుగుణంగా, పథకాల, కార్యక్రమాల అమలుకు, సేవలకుగాను రిజిస్ట్రేషన్ పొందిన సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

## అధ్యాయం X ప్రత్యేక వైకల్యాల ధ్రువీకరణ

**ప్రత్యేక వైకల్యాల మూల్యాంకనానికి మార్గదర్శకాలు**

**56.** ఒక వ్యక్తిలోని ప్రత్యేక వైకల్యం ఎంత శాతం ఉన్నదో నిర్ధారించడానికి మార్గదర్శక సూత్రాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది.

**సర్టిఫికెట్ మంజూరు చేసే అధికారి నియామకం**

**57.** (1) వైకల్య సర్టిఫికెట్ మంజూరు చేసేందుకు కావలసిన అర్హతలు, అనుభవము కలిగిన వ్యక్తులను సంబంధిత ప్రభుత్వం నియమిస్తుంది;

(2) సర్టిఫికెట్ మంజూరు చేసే అధికారి పరిధి, మరియు ఆ అధికారి పాటించవలసిన నిబంధనలు, షరతులను కూడా సంబంధిత ప్రభుత్వం నియమిస్తుంది.

**సర్టిఫికెట్ జారీ ప్రక్రియ**

**58.** (1) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో, వైకల్యంగల ఏ వ్యక్తి అయినా తన ప్రత్యేక వైకల్యంపై స్పష్టమైన సమాచారంతో, సర్టిఫికెట్ మంజూరు చేసే అధికారికి దరఖాస్తును అందజేయాలి;

(2) దరఖాస్తును స్వీకరించిన అధికారి సబ్ సెక్షన్ (1) ప్రకారం, సెక్షన్ 56 నిబంధనను అనుసరించి పేర్కొనబడిన మార్గదర్శకాల ప్రకారం ఆ వ్యక్తికున్న ప్రత్యేక వైకల్యాన్ని పరిశీలించి, ఆ పరిశీలన లేదా మూల్యాంకనం తరువాత, సర్టిఫికెట్ మంజూరు చేసే అధికారి ఈ క్రింది చర్యలను తీసుకుంటారు.

(ఎ) కేంద్ర ప్రభుత్వం పేర్కొన్న నమూనా ప్రకారం ఆ వ్యక్తికి వైకల్యం ఉన్నట్లు ధృవీకరణ పత్రాన్ని (సర్టిఫికెట్) జారీ చేస్తారు. లేదా,

(బి) చెప్పబడిన ప్రత్యేక వైకల్యం, ఆ వ్యక్తికి లేదని రాతపూర్వకంగా తెలియజేస్తారు.

(3) ఈ సెక్షన్ కింద జారీచేసిన వైకల్యం సర్టిఫికెట్ దేశ వ్యాప్తంగా గుర్తింపబడుతుంది;

సర్టిఫికెట్ జారీచేసే అధికారి నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీలు

**59.** (1) సర్టిఫికెట్ జారీచేసే అధికారి నిర్ణయాన్ని వ్యతిరేకించిన పక్షంలో, బాధిత వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల మరియు విధానంలో, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయింపబడిన పునర్విచారణ (అప్పెలేట్) అధికారికి అప్పీలు చేసుకోవచ్చును.

(2) విన్నపాన్ని స్వీకరించిన పునర్విచారణ (అప్పెలేట్) అధికారి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో ఆ అప్పీలుపై నిర్ణయం తీసుకుంటారు;

## అధ్యాయం XI

## వైకల్యంపై కేంద్ర,రాష్ట్ర సలహా బోర్డులు మరియు జిల్లా స్థాయి కమిటీలు

వైకల్యంపై కేంద్ర సలహా బోర్డు వ్యవస్థీకరణ

**60.** (1) ఈ చట్టంచే యివ్వబడిన అధికారాలను వినియోగించటానికి, నిర్దేశించబడిన విధులను నిర్వర్తించటానికి, కేంద్ర సలహా బోర్డు అనే ఒక విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటన ద్వారా నెలకొల్పుతుంది.

(2) కేంద్ర సలహా బోర్డులో సభ్యులుగా ఈ క్రింది వారు ఉంటారు:-

(ఎ) కేంద్ర ప్రభుత్వ వైకల్యంగల వ్యక్తుల వ్యవహారాల శాఖా మంత్రి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) అధ్యక్షులుగా

(బి) కేంద్ర ప్రభుత్వంలో వైకల్యంగల వ్యక్తుల వ్యవహారాల శాఖ సహాయమంత్రి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) ఉపాధ్యక్షులుగా,

(సి) లోక్‌సభ నుండి ఇద్దరు, రాజ్యసభ నుండి ఒకరుగా, మొత్తం ముగ్గురు పార్లమెంటు సభ్యులు,

(డి) రాష్ట్రాలకు చెందిన వైకల్యంగల వ్యక్తుల వ్యవహారాల శాఖల మంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంటు గవర్నరులు లేదా పరిపాలనాధికారులు ఎక్స్ అఫిషియో (పదవులను బట్టి) సభ్యులుగా,

(ఇ) భారత ప్రభుత్వంలో వైకల్యంగల వ్యక్తుల వ్యవహారాల మంత్రిత్వ శాఖల లేదా విభాగాల, సామాజిక న్యాయం మరియు సాధికారతశాఖ, పాఠశాల విద్య మరియు అక్షరాస్యతశాఖ, ఉన్నత విద్యాశాఖ, మహిళా శిశు అభివృద్ధిశాఖ, వ్యయం, సిబ్బంది శిక్షణశాఖ, పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదులశాఖ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమంశాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, పంచాయితీరాజ్ శాఖ, పారిశ్రామిక విధానం మరియు విస్తరణశాఖ, పట్టణాభివృద్ధి, గృహ మరియు పట్టణ పేదరిక నిర్మూలనశాఖ, శాస్త్ర,సాంకేతిక విజ్ఞానశాఖ ప్రచార మరియు సమాచార పరిజ్ఞానశాఖ, న్యాయ వ్యవహారాలశాఖ, ప్రభుత్వ రంగ సంస్థలశాఖ, యువజన వ్యవహారాలు, సాంస్కృతిక మరియు క్రీడలశాఖ, రోడ్డు రహదారుల రవాణశాఖ, పౌరవిమానయానశాఖ ఈ శాఖలన్నిటి కార్యదర్శులు ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఎఫ్) నీతి ఆయోగ్ కార్యదర్శి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(జి) భారత పునరావాస కౌన్సిల్ చైర్ పర్సన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు

(హెచ్) ఆటిజం, పాక్షిక పక్షవాతం, బుద్ధి మాంద్యము, బహుళ వైకల్యాలుగల వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు

చైర్‌పర్సన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఐ) వైకల్యం గల వ్యక్తుల ఆర్థికాభివృద్ధి జాతీయ కార్పొరేషన్ చైర్మన్, కం మేనేజింగ్ డైరెక్టర్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(జె) కృత్రిమ అవయవాల ఉత్పత్తుల సంస్థ చైర్మన్, కం మేనేజింగ్ డైరెక్టర్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(కె) రైల్వే బోర్డు చైర్మన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఎల్) ఉద్యోగ, ఉపాధిశాఖ, కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖల డైరెక్టర్ జనరల్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఎం) విద్యా విషయక పరిశోధన మరియు శిక్షణ జాతీయ కౌన్సిల్ డైరెక్టర్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఎన్) ఉపాధ్యాయ విద్య జాతీయ కౌన్సిల్ చైర్‌పర్సన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు.

(ఒ) విశ్వవిద్యాలయాల నిధుల కమిషన్ చైర్‌పర్సన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(పి) భారత మెడికల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి)సభ్యులు;

(క్యూ) కింద పేర్కొనబడిన సంస్థల డైరెక్టర్‌లు ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు:

(i) డెహ్రాడూన్‌లోని దృష్టి లోపంగల వ్యక్తుల జాతీయ సంస్థ;

(ii) మానసిక వికలాంగుల జాతీయ సంస్థ, సికంద్రాబాద్;

(iii) పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ శారీరక వికలాంగుల సంస్థ, న్యూఢిల్లీ;

(iv) అలీ యవర్ జంగ్ వినికిడి లోపం గల వ్యక్తుల జాతీయ సంస్థ, ముంబయి;

(v) ఎముకల సంబంధ అంగవైకల్యం గల (వ్యక్తుల) జాతీయ సంస్థ, కలకత్తా;

(vi) పునరావాస శిక్షణ, పరిశోధనల జాతీయ సంస్థ, కటక్;

(vii) బహుళ వైకల్యం గల వ్యక్తుల సాధికారత జాతీయ సంస్థ, చెన్నై;

(viii) మానసిక ఆరోగ్య మరియు మానసిక శాస్త్రాల జాతీయ సంస్థ, బెంగుళూరు;

(ix) భారతీయ సంజ్ఞల భాష పరిశోధన మరియు శిక్షణ సంస్థ, న్యూఢిల్లీ;

(ఆర్) కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసే సభ్యులు (ఈ క్రింది వారు)

(i) వైకల్యం, పునరావాస రంగంలో ఐదుగురు నిపుణులు;

(ii) వైకల్యంతోను, వైకల్యం గల వ్యక్తుల సంస్థలతో సంబంధమున్న ప్రభుత్వేతర సంస్థ ప్రతినిధులైయుండి, సాధ్యమైనంతవరకు స్వయానా వైకల్యం గల వ్యక్తులు అయిన పది మంది సభ్యులు;
వీరిలో కనీసం ఐదుగురు మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలనుండి కనీసం ఒక్కొక్కరు ఉండాలి.

(iii) జాతీయ, వాణిజ్య, పరిశ్రమల ఛాంబర్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు;

(ఎస్) భారత ప్రభుత్వ వైకల్య విభాగ సంయుక్త కార్యదర్శి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

**సభ్యుల సేవకు షరతులు నిబంధనలు**

**61.** (1) ఈ చట్టం క్రింద మరొక విధంగా నిర్దేశించబడితే తప్ప, సెక్షన్ 60 క్లాజు (ఆర్) సబ్ సెక్షన్ (2) ప్రకారం కేంద్ర సలహా బోర్డు సభ్యులుగా నామినేట్ చేయబడినవారు, నామినేట్

www.apdhhgoa.com



చేయబడిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు పదవీలో కొనసాగుతారు;
అట్టి సభ్యుడు తన పదవీకాలం ముగిసినప్పటికీ, తానున్న హోదాలో వేరొక వారసుడు వచ్చేంత వరకు ఆ పదవీలో కొనసాగవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వం అవసరమని భావిస్తే, సెక్షన్ 60 క్లాజు (ఆర్) సబ్ సెక్షన్ (2) ప్రకారం, నామినేట్ చేయబడిన సభ్యుడినైనా, తన పదవీ కాలం ముగియక మునుపే ఆ వ్యక్తి తన అభిప్రాయం చెప్పుకునేందుకు తగిన అవకాశం కల్పించి, ఆపై తొలగించవచ్చును.

(3) సెక్షన్ 60 క్లాజు (ఆర్) సబ్ సెక్షన్ (2) ప్రకారం నామినేట్ చేయబడిన ఏ సభ్యుడినైనా ఎప్పుడైనా తన సభ్యత్వానికి రాజీనామా చేయవచ్చును. ఆ రాజీనామాను తన స్వదస్తూరితో కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దే శించి రాసి సమర్పించవలెను. దానితో ఆ సభ్యుని స్థానం ఖాళీ అవుతుంది.

(4) కేంద్ర కమిటీ సభ్యత్వ పదవులలో మధ్యలో ఏదైనా ఖాళీ ఏర్పడితే ఆ ఖాళీలో తాజాగా నామినేట్ చేయబడిన వ్యక్తి ఖాళీ చేసిన వ్యక్తికి మిగిలిన పదవీ కాలం వరకు మాత్రమే సభ్యుడిగా కొనసాగడం జరుగుతుంది;

(5) సెక్షన్ 60 సబ్ సెక్షన్ (2) క్లాజు (ఆర్) సబ్ సెక్షన్ (i) మరియు

(iii) ప్రకారం నామినేట్ చేయబడిన సభ్యుడు తిరిగి నామినేట్ చేయబడడానికి అర్హుడు;

(6) సెక్షన్ 60 సబ్ సెక్షన్ (2) క్లాజు (ఆర్) సబ్ సెక్షన్ (i) మరియు (ii) ప్రకారం నామినేషన్ చేయబడిన సభ్యులు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అలవెన్సులు (భత్యములు) పొందుతారు.

అర్హత రద్దు

**62. (1) కేంద్ర సలహా బోర్డులో సభ్యులు కావడానికి, ఈ క్రింది రకముల వ్యక్తులు అనర్హులు :-**

(ఏ) దివాళా తీసిన వ్యక్తిగా తీర్పు చెప్పబడినా, రుణాల చెల్లింపును ఎగవేసినా, రుణ భారంతో ఉన్నా;

(బి) స్థిరబుద్ధి లేని వాడని సంబంధిత కోర్టుచే ధృవీకరించబడినా;

(సి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయంలో, అనైతిక ప్రవర్తనగల ఏదైనా నేరం చేసినట్లు లేదా చేస్తునట్లు రుజువు చేయబడినా, శిక్షింపబడినా;

(డి) ఈ చట్టం కింద ఏ సమయంలోనైనా నేరానికి పాల్పడినట్లు రుజువు చేయబడినా లేదా శిక్షింపబడినా;

(ఇ) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయంలో, తన పదవిని దుర్వినియోగం చేయడంవల్ల, తాను తన సభ్యత్వంలో కొనసాగడం ప్రజానీకం యొక్క ప్రయోజనాలకు విరుద్ధమయ్యే పరిస్థితి ఏర్పడినా.

(2) ఈ సెక్షన్ క్రింద, కేంద్ర ప్రభుత్వం ఒక సభ్యుని తొలగించే ముందు, ఆ వ్యక్తికి తన అభిప్రాయం చెప్పుకునేందుకు తగిన అవకాశమిచ్చిన తరువాతనే తొలగింపు ఆదేశాలు జారీ చేయాలి.

(3) సెక్షన్ 61 సబ్ సెక్షన్ (5) లేదా సబ్ సెక్షన్ (1) ప్రకారం తొలగించిన ఏ సభ్యుడైనా తిరిగి నామినేట్ చేయడానికి అనర్హుడు.

సీట్లు ఖాళీలు

**63.** సెక్షన్ 62 ప్రకారం కేంద్ర సలహా బోర్డు సభ్యునిగా ఏ సభ్యుడినైనా తొలగించిన పక్షంలో ఆ సీటు ఖాళీ అవుతుంది;

వైకల్యంపై కేంద్ర సలహా బోర్డు సమావేశాలు

**64.** కేంద్ర సలహా బోర్డు కనీసం 6 నెలలకు ఒకసారి సమావేశమై నిర్దేశించిన నిబంధనలు,

పద్ధతుల మేరకు, అజెండాపై వ్యవహారాలు ఆ సమావేశాలలో నిర్వహించాలి.

**వైకల్యంపై కేంద్ర సలహా బోర్డు విధులు**

**65.** (1) ఈ చట్టపు ఆదేశాల ప్రకారం ఏర్పరచబడిన కేంద్ర సలహా బోర్డు, వైకల్యానికి సంబంధించిన విషయాలపై జాతీయ స్థాయి సంప్రదింపులు, సలహా అంగముగా ఉండి, వైకల్యం గల వ్యక్తుల సాధికరతకు, వారి హక్కుల సంపూర్ణ అనుభవానికీ సమగ్రమైన విధానాన్ని నిరంతరంగా రూపొందించే పనిని పర్యవేక్షిస్తుంది.

(2) ప్రత్యేకించి, రాబోయే అన్ని కేటాయింపులపట్ల ఎలాంటి విరోధమూ లేకుండా, వైకల్యంపై కేంద్ర సలహా బోర్డు ఈ క్రింది విధులను నిర్వర్తిస్తుంది:-

(ఎ) వైకల్యానికి సంబంధించిన విధానాలు, కార్యక్రమాలు, శాసనాలు, పథకాల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలనిస్తుంది;

(బి) వైకల్యం గల వ్యక్తులకు సంబంధించి ఉత్పన్నమయ్యే సమస్యలపట్ల స్పందించే విషయమై ఒక జాతీయ విధానాన్ని రూపొందిస్తుంది;

(సి) వైకల్యం గల వ్యక్తులకు సంబంధించిన వ్యవహారాలు చూస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల, ఇతర ప్రభుత్వ సంస్థల, ప్రభుత్వేతర సంస్థల (స్వచ్ఛంద సంస్థల) కార్యకలాపాలను సమీక్షించి, సమన్వయ పరుస్తుంది.

(డి) జాతీయ ప్రణాళికలో వైకల్యం గల వ్యక్తుల కోసం పథకాలు, ప్రాజెక్టులు చేపట్టే విధంగా సంబంధింత అధికారులు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు;

(ఇ) వైకల్యం గల వ్యక్తులకు అందుబాటు వసతులు, సౌకర్యవంతమైన/హేతుబద్ధమైన గృహవసతి, మరియు సమాచారం, సేవలు అనుకూల వాతావరణం, సామాజిక జీవనంలో భాగస్వామ్యం అనే విషయలలో వివక్ష లేకుండుట ఈ పరిస్థితులను కల్పించేదుకు, తగిన చర్యలకు సిఫారసు చేస్తుంది;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తులు సంపూర్ణ భాగస్వామ్యాన్ని సాధించే విషయంలో, చట్టాల, విధానాల, కార్యక్రమాల ప్రభావం యెలా వుందో పరిశీలిస్తూ, వాటిని మూల్యాంకనం చేస్తుంది.

(జి) కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా వారికి విధించే యితర విధులను కూడా నిర్వర్తిస్తుంది;

**వైకల్యంపై రాష్ట్ర సలహా బోర్డు**

**66.** (1) ప్రతి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా వైకల్యం గురించి ఒక రాష్ట్ర సలహా బోర్డును తమకు ఈ చట్టం ప్రకారం యివ్వబడిన అధికారాలను వినియోగించటానికి, విధులను నిర్వర్తించటానికి ఏర్పాటు చేస్తుంది.

(2) రాష్ట్ర సలహా సంఘంలో ఈ క్రింది వారు సభ్యులుగా ఉంటారు:-

(ఎ) రాష్ట్ర ప్రభుత్వ వైకల్యం వ్యవహారాల శాఖ మంత్రి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) అధ్యక్షుడు/చైర్ పర్సన్.

(బి) రాష్ట్ర ప్రభుత్వ వైకల్యం వ్యవహారాల శాఖ సహాయ లేదా ఉప మంత్రి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) ఉపాధ్యక్షుడు.

(సి) రాష్ట్ర ప్రభుత్వంలో వైకల్యం వ్యవహారాల శాఖ, పాఠశాల విద్యాశాఖ, అక్షరాస్యత మరియు ఉన్నత విద్యాశాఖ, మహిళా శిశు అభివృద్ధిశాఖ, ఆర్థిక, వ్యయం, సిబ్బంది, శిక్షణలశాఖ, ఆరోగ్యం మరియు

www.apdhhgoa.com



కుటుంబ సంక్షేమశాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, పారిశ్రామిక విధానం మరియు విస్తరణశాఖ, కార్మిక మరియు ఉపాధిశాఖ, పట్టణాభివృద్ధిశాఖ, గృహ నిర్మాణ మరియు పట్టణ పేదరిక నిర్మూలనశాఖ,శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలశాఖ సమాచార పరిజ్ఞానశాఖ, ప్రభుత్వ సంస్థలశాఖ, న్యాయ వ్యవహారాలశాఖ, ప్రభుత్వ రంగ సంస్థలశాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడలశాఖ, రోడ్డు రవాణాశాఖ - - ఈ అన్ని శాఖల, మరియు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర శాఖల కార్యదర్శులు ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(డి) రాష్ట్ర శాసనసభకు చెందిన ఇద్దరు సభ్యులు, శాసనమండలి నుండి ఒకరు; శాసనమండలి లేని పక్షంలో శాసనసభ నుండి ముగ్గురు సభ్యులు ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యులు;

(ఇ) రాష్ట్ర ప్రభుత్వంచే ఈ క్రింది వారు నామినేట్ చేయపడతారు:-

(i) అంగ వైకల్యం, పునరావాస రంగాలలో ఐదుగురు నిపుణులు;

(ii) ఐదుగురు సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రకారం వివిధ జిల్లాలకు రొటేషన్ పద్ధతిలో ప్రాతినిధ్యం వహించే విధంగా, రాష్ట్ర ప్రభుత్వంచే నామినేట్ చేయబడతారు;
సబ్ క్లాజులో నిర్దేశించిన మేరకు జిల్లా అధికార యంత్రాంగం సిఫారసును బట్టి మాత్రమేపై సభ్యుల నామినేషన్ చేయబడుతుంది.

(iii) వైకల్యానికి సంబంధించి పనిచేసే ప్రభుత్వేతర సంస్థలు లేదా సంఘాలకు ప్రతినిధులైయుండి, సాధ్యమైనంతవరకు స్వతహాగా వైకల్యం గల వ్యక్తులైన పది మంది సభ్యులు,ఈ క్లాజు కింద నామినేట్ అయిన పది మందిలో కనీసం ఐదుగురుమహిళలు, ఒకరు షెడ్యూలు కులాలు, మరొకరు షెడ్యూలు తెగలకు చెందిన వారు అయిఉండాలి;

(iv) ముగ్గురికి మించకుండా రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల ఛాంబర్‌కు చెందిన సభ్యులు;

(ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వంలో వైకల్యం వ్యవహారాల శాఖలో పనిచేస్తూ, సంయుక్త కార్యదర్శి హోదాకు తగ్గని అధికారి ఎక్స్ అఫిషియో (పదవిని బట్టి) సభ్యుడు - కార్యదర్శి.

**సభ్యుల షరతులు నిబంధనలు**

**67.**(1) ఈ చట్టం చేత మరోక విధంగా నిర్దేశించబడితే తప్ప, సెక్షన్ 66 క్లాజు (ఇ) సబ్ సెక్షన్ (2) ప్రకారం నామినేట్ చేయబడిన రాష్ట్ర సలహా బోర్డు నామినేట్ చేయబడిన తేదీ నుండి మూడు సంవత్సరాల పాటు పదవిలో ఉంటుంది;ప్రతి సభ్యుడు తన పదవీకలం ముగిసినప్పటికీ, తన వారసుడు పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు బోర్డు సభ్యుడిగా కొనసాగుతారు;

(2) సెక్షన్ 66 క్లాజు (ఇ) సబ్ సెక్షన్ (2) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ఏ సభ్యుని అయినా తన పదవీ కాలం ముగియక ముందే తొలగంచాలనుకుంటే, ముందు ఆ వ్యక్తి తన అభిప్రాయం చెప్పుకోవడానికి తగిన అవకాశం యిచ్చిన తరువాత మాత్రమే తొలగించవచ్చును.

(3) సెక్షన్ 66 క్లాజు (ఇ) సబ్ సెక్షన్ (2) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ఏ సభ్యుడైనా ఎప్పుడైనా తన స్వదస్తూరితో రాసిన రాజీనామాను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించవచ్చును. దానితో

www.apdhhgoa.com



అప్పటి నుండి ఆ పదవికి ఖాళీ ఏర్పడుతుంది;

(4) రాష్ట్ర సలహా బోర్డు సభ్యత్వ పదవులలో ఏదైనా ఖాళీ ఏర్పడితే ఆ ఖాళీలో కొత్త వ్యక్తిని నామినేట్ చేయవచ్చును. ఆ వ్యక్తి తాను ఎవరి ఖాళీలో నామినేట్ చేయబడునో, ఆ వ్యక్తికి మిగిలిన పదవీ కాలం వరకు మాత్రమే కొనసాగడం జరుగుతుంది;

(5) సెక్షన్ 66 సబ్ సెక్షన్ (2) క్లాజు (ఇ) సబ్ క్లాజు (i) మరియు (iii) ప్రకారం నామినేషన్ చేయబడిన సభ్యుడు తిరిగి నామినేషన్ చేయబడటానికి అర్హుడు;

(6) సెక్షన్ 66 సబ్ సెక్షన్ (2) క్లాజు (ఇ) సబ్ క్లాజు (i) మరియు (ii) ప్రకారం నామినేషన్ చేయబడిన సభ్యుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అలవెన్సులు (భత్యములు) పొందేందుకు అర్హుడు;

**నామినేషన్‌కు అర్హతలు**

**68.** (1) ఈ క్రింది రకముల వ్యక్తులు రాష్ట్ర సలహా బోర్డు సభ్యత్వానికి అనర్హులు :-

(ఎ) ఏ సమయంలోనైనా దివాళా తీసిన వ్యక్తిగా తీర్పు చెప్పబడినా, రుణాల చెల్లింపును ఎగవేసినా, రుణ భారంతో ఉన్నా;

(బి) స్థిరబుద్ధి లేని వాడని సంబంధిత కోర్టుచే ధృవీకరించబడినా;

(సి) రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంలో, అనైతిక ప్రవర్తనగల ఏదైనా నేరం చేసినట్లు లేదా చేస్తునట్లు రుజువు చేయబడినా, శిక్షింపబడినా;

(డి) ఈ చట్టం కింద ఏ సమయంలోనైనా నేరానికి పాల్పడినట్లు రుజువు చేయబడినా లేదా శిక్షింపబడినా;

(ఇ) రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంలో, తన పదవిని దుర్వినియోగం చేయడంవల్ల, తాను తన సభ్యత్వంలో కొనసాగడం, ప్రజానీకం యొక్క ప్రయోజనాలను విరుద్ధమయ్యే పరిస్థితి ఏర్పడినా;

(2) ఈ సెక్షన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఒక సభ్యుని తొలగించే ముందు, ఆ వ్యక్తికి తన అభిప్రాయం చెప్పుకునేందుకు తగిన అవకాశమిచ్చిన తరువాతనే తొలగింపు ఆదేశాలు జారీ చేయాలి.

(3) సెక్షన్ 67 సబ్ సెక్షన్ (5) లేదా సబ్ సెక్షన్ (1) ప్రకారం తొలగించిన ఏ సభ్యుడైనా రీనామినేట్ చేయబడటానికి అనర్హుడు.

**సీట్ల ఖాళీలు**

**69.** సెక్షన్ 68 ప్రకారం రాష్ట్ర సలహా బోర్డు సభ్యునిగా ఏ సభ్యుడినైనా తొలగించిన పక్షంలో ఆ సీటు ఖాళీ అవుతుంది;

వైకల్యంపై రాష్ట్ర సలహా బోర్డు సమావేశాలు

**70.** రాష్ట్ర సలహా బోర్డు కనీసం 6 నెలలకు ఒకసారి సమావేశమై నిర్దేశించిన నిబంధనల పద్ధతుల మేరకు అజెండాలు సమావేశాలలో నిర్వహించాలి.

**వైకల్యంపై రాష్ట్ర సలహా బోర్డు విధులు**

**71.** (1) ఈ చట్టపు ఆదేశాల ప్రకారం, ఏర్పరచబడిన రాష్ట్ర సలహా బోర్డు, వైకల్యానికి సంబంధించిన విషయాలపై రాష్ట్ర స్థాయి సంప్రదింపులు, సలహా సంఘముగా వుండి, వైకల్యం గల వ్యక్తుల సాధికారతకు, వారి హక్కుల సంపూర్ణ అనుభవానికి, సమగ్రమైన విధానాన్ని నిరంతరంగా రూపొందించే పనిని పర్యవేక్షిస్తుంది.

(2) ప్రత్యేకించి, రాబోయే అన్ని కేటాయింపులపట్ల ఎలాంటి విరోధమూ లేకుండా, రాష్ట్ర సలహా బోర్డు వైకల్యంపై ఈ క్రింది విధులను నిర్వర్తిస్తుంది.

(ఎ) వైకల్యానికి సంబంధించిన విధానాలు, కార్యక్రమాలు, శాసనాలు, పథకాల గురించి, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలనిస్తుంది;

(బి) వైకల్యం గల వ్యక్తులకు సంబంధించి ఉత్పన్నమయ్యే సమస్యలపట్ల స్పందించే విషయమై ఒక రాష్ట్ర విధానాన్ని రూపొందిస్తుంది.

(సి) వైకల్యం గల వ్యక్తులకు సంబంధించిన వ్యవహారాలు చూస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల, ఇతర ప్రభుత్వ సంస్థల, ప్రభుత్వేతర సంస్థల (స్వచ్ఛంద సంస్థల) కార్యకలాపాలను సమీక్షించి, సమన్వయపరుస్తుంది.

(డి) రాష్ట్ర ప్రణాళికలో వైకల్యం గల వ్యక్తుల కోసం పథకాలు, ప్రాజెక్టులు చేపట్టే విధంగా సంబంధింత అధికారులు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు;

(ఇ) వైకల్యం గల వ్యక్తులకు అందుబాటు వసతులు, సౌకర్యవంతమైన/హేతుబద్ధమైన గృహవసతి మరియు సమాచారం, సేవలు, అనుకూల వాతావరణం, సామాజిక జీవనంలో భాగస్వామ్యం అనే విషయాలలో వివక్ష లేకుండుట – – ఇట్టి పరిస్థితులను కల్పించేందుకు తగిన చర్యలకు సిఫారసు చేస్తుంది;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తులు సంపూర్ణ భాగస్వామ్యాన్ని సాధించే విషయంలో చట్టాల, విధానాల, కార్యక్రమాల ప్రభావం యెలా ఉందో పరిశీలిస్తూ, వాటిని మూల్యాంకనం చేస్తుంది.

(జి) రాష్ట్ర ప్రభుత్వం సమయానుకూలంగా వారికి విధించే యితర విధులను కూడా నిర్వర్తిస్తుంది;

*వైకల్యంపై జిల్లా కమిటీ*

**72.** రాష్ట్ర ప్రభుత్వం తాను నిర్దేశించే విధులను నిర్వర్తించటానికి, వైకల్యంపై జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తుంది.

*ఖాళీలు బోర్డుల చర్యలను రద్దు చేయవు*

**73.** కేవలం ఖాళీలు ఉన్నందువల్లనో, లేదా కమిటీ ఏర్పాటులో లోటు ఉన్నందువల్లనో వైకల్య విషయ కేంద్ర సలహా బోర్డు, రాష్ట్ర సలహా బోర్డు, జిల్లా స్థాయి కమిటీల చర్యలుగాని తీర్మాన వ్యవహారాలు గాని రద్దు కావు. కనుక వాటిని ప్రశ్నించే ప్రసక్తి లేదు.

## అధ్యాయం XII

## వైకల్యంగల వ్యక్తుల కొరకు వికలాంగుల ప్రధాన కమిషనర్ మరియు రాష్ట్ర కమిషనర్

*ప్రధాన కమిషనర్, కమిసనర్ల నియామకం*

**74** (1) ఈ చట్ట ఉద్దేశముల ప్రకారం వైకల్యం గల వ్యక్తుల కొరకు, కేంద్ర ప్రభుత్వం, ప్రకటన ద్వారా ఒక ప్రధాన కమిషనర్‌ను వైకల్యం గల వ్యక్తుల కోసం నియమిస్తుంది.

(ఈ చట్టంలో ప్రతిసారి 'ప్రధాన కమిషనర్' అని పిలుస్తాము.)

(2) ప్రధాన కమిషనర్‌కు సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా ఇద్దరు కమిషనర్‌లను నియమించాలి. వారిలో ఒక కమిషనర్ వైకల్యం గల వ్యక్తి అయి ఉండాలి.

(3) పునరావాసానికి సంబంధించిన విషయాలపై ప్రత్యేక పరిజ్ఞానం, లేదా ఆచరణాత్మక అనుభవం లేనిదే ఒక వ్యక్తి ప్రధాన కమిషనర్‌గా గాని, కమిషనర్‌గా నియమింపబడేందుకు అర్హులు కాదు;

(4) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జీతాలు, అలవెన్సులు, ఇతర సేవా షరతులు, నిబంధనలు (పెన్షన్, గ్రాట్యుటీ, ఇతర పదవీ విరమణ సదుపాయాలతో సహా) ప్రధాన కమిషనర్, కమిషనర్‌లకు కల్పించాలి;

(5) ప్రధాన కమిషనర్‌కు విధి నిర్వహణలో సహాయపడేందుకు అవసరమైన వివిధ రకాల తరగతుల అధికారులు ఇతర సిబ్బందిని కేంద్రంప్రభుత్వం నిర్దేశిస్తుంది. ఇందుకు తగిన వారుగా భావించిన సిబ్బందిని మాత్రమే కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.

(6) అట్లు నియమింపబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను ప్రధాన కమిషనర్ పర్యవేక్షణలోను నియంత్రణలోను నిర్వహిస్తారు.

(7) పై అధికారులు, సిబ్బంది యొక్క జీతాలు, అలవెన్సులు ఇతర సేవా నిబంధనలు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉంటాయి;

(8) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పద్ధతిలో, 11 మందికి మించకుండా, వివిధ వైకల్యాలలో నిపుణులైన సభ్యులతో నియమించబడిన సలహా కమిటీ ప్రధాన కమిషనర్‌కు సహాయపడుతుంది.

ప్రధాన కమిషనర్ విధులు

**75.** (1) ప్రధాన కమిషనర్ ఈ క్రింది విధులు నిర్వర్తిస్తారు:

(ఎ) గుర్తించడం: తనంతట తానుగా లేదా ఇతర విధంగా, ఏదైనా చట్టం లేదా విధానం లేదా కార్యక్రమం లేదా ప్రక్రియలు ఈ చట్టానికి అనుగుణంగా లేని యెడల, వాటిని గుర్తించి, వాటికి తీసుకోవలసిన సవరణ చర్యలకు సిఫారసు చేస్తారు;

(బి) <u>విచారణ:</u> తనంతట తానుగా లేదా ఇతర విధంగా, వైకల్యం గల వ్యక్తుల హక్కులకు, రక్షణలకు భంగం కలిగినప్పుడు, వాటి విషయంలో చర్యలు తీసుకునే తగిన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గనుక, విచారణ జరిపి ఆ విషయాలపై సవరణ చర్యల గురించి సముచిత అధికారులతో వ్యవహారం జరుపుతారు.

(సి) వైకల్యం గల వ్యక్తుల హక్కుల సంరక్షణ కొరకు ఈ చట్టముచే లేదా ఈ చట్టము క్రిందగాని, ప్రస్తుతము అమలులోనున్న ఏ చట్టము క్రిందనైనా గాని, ఉన్న సంరక్షణ/భద్రత వ్యవస్థలను సమీక్ష చేసి వాటి సమర్ధవంతమైన అమలుకు తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేస్తారు.

(డి) వైకల్యం గల వ్యక్తుల హక్కుల వినియోగానికి అడ్డుపడే, లేక ఆ వినియోగాన్ని పరిమితం చేసే అంశాలను సమీక్ష చేసి తగిన దిద్దుబాటుచర్యలకు సిఫారసు చేస్తారు;

(ఇ) వైకల్యం గల వ్యక్తుల హక్కుల సంబంధించిన చదువు ఒప్పందాలు, ఇతర అంతర్జాతీయ సాధనాలను అధ్యయనం చేసి సమర్ధవంతమైన అమలుకు సిఫారసులు చేస్తారు;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తుల హక్కుల విషయంపై పరిశోధనలను స్వయంగా చేపడతారు లేదా ప్రోత్సహిస్తారు;

(జి) వైకల్యం గల వ్యక్తుల హక్కుల పైన, ఆ హక్కుల పరిరక్షణనకు గల సంరక్షణ లేదా భద్రతపై అవగాహనను పెంపొందిస్తారు;

(హెచ్) ఈ చట్టంలోని నిర్దేశాలను అనుసరించి వైకల్యం గల వ్యక్తుల కొరకు వున్న పథకాలు, కార్యక్రమాల అమలును పరిశీలిస్తూ ఉంటారు;

(ఐ) వైకల్యం గల వ్యక్తుల లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగాన్ని పరిశీలిస్తూ ఉంటారు;

(జె) కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన యితర విధులను కూడా నిర్వర్తిస్తారు;

(2) ఈ చట్టం క్రిందకి వచ్చే ఏ విషయం గురించి అయినా గాని, యితర కమిషనర్లను సంప్రదిస్తూ, తన విధులను నిర్వర్తిస్తారు;

ప్రధానకమిషనర్ సిఫారసులపై, తగిన అధికారుల చర్యలు

**76.** సెక్షన్ 75 క్లాజ్ (బి) ప్రకారం ప్రధాన కమిషనర్ ఏవైనా సిఫారసులు తగిన అధికారులకు చేసిన ప్రతిసారి, ఆ అధికారులు వాటిపై తగిన చర్యలు చేపట్టాలి. ప్రతిపాదనలు అందుకున్న తేదీ నుండి మూడు నెలలలోపు తాము తీసుకున్న చర్యలను ప్రధాన కమిషనర్‌కు వెల్లడించాలి; ప్రధాన కమిషనర్ ప్రతిపాదనలను అధికారి అంగీకరించని పక్షంలో, అందుకు తగిన కారణాలు చూపుతూ ప్రధాన కమిషనర్‌కు మూడు నెలలలోపు సమాచారం అందించాలి. అంతేకాకుండా బాధిత వ్యక్తికి కూడా సమాచారం ఇవ్వాలి;

ప్రధానకమిషనర్ అధికారాలు

**77.** (1) ఈ చట్ట ప్రకారం ప్రధాన కమిషనర్ తన విధులను అమలుపరచేందుకు సివిల్‌కోర్టుకు సమానమైన అనగా 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ క్రిందికి వచ్చే కోర్టుకున్న అధికారాలను కలిగి యుంటారు. దాని ప్రకారమే తన దగ్గరకు వచ్చే కేసుల విషయంలో ఈ క్రింది అధికారాలను కలిగి వుంటారు:

(ఎ) సాక్షులకు సమన్లు జారీ చేసి, వారిని పిలిపించుకునే అధికారం;

(బి) అవసరమైన డాక్యుమెంట్లు కనుగొనేందుకు అవసరమైన ప్రక్రియ చేపట్టడం;

(సి) కోర్టు, కార్యాలయాల నుండి అవసరమైన రికార్డులు లేదా ప్రతులను తెప్పించుకోవడం;

(డి) అఫిడవిట్‌లకు సంబంధించి సాక్ష్య ఆధారాలు సేకరించడం;

(ఇ) సాక్షులు, డాక్యుమెంటులు పరిశీలించేందుకు అవసరమైన కమిషన్‌ను వేయడం;

(2) ప్రధాన కమిషనర్ ముందుంచబడిన ప్రతి విచారణ భారత శిక్షాస్మృతి 193 మరియు 228 సెక్షన్‌ల ప్రకారం న్యాయ విచారణ అవుతుంది. 1973 నేర విచారణ స్మృతి **XXVI** వ అధ్యాయం, 195వ సెక్షన్ ప్రకారం ప్రధాన కమిషనర్ సివిల్ కోర్టు అధికారాలను కలిగి ఉంటారు;

ప్రధాన కమిషనర్ వార్షిక, ప్రత్యేక నివేదికలు

**78.** (1) ప్రధాన కమిషనర్ ప్రతి ఏడాది వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. అలాగే, తన అభిప్రాయంలో ఏదైనా సత్వరమైన లేదా ముఖ్యమైన విషయమై యుండి, అది వార్షిక నివేదిక వరకు వేచియుండి విషయం కానప్పుడు, ప్రధాన కమిషనర్ ఎప్పుడైనా సరే, ప్రత్యేక నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తారు;

(2) ప్రధాన కమిషనర్ సమర్పించిన వార్షిక, ప్రత్యేక నివేదికలను, వాటిపై తీసుకున్న చర్యల వివరాలతో, లేదా తీసుకోవలసిన చర్యల ప్రతిపాదనలతో, లేదా నివేదికలోని సిఫారసులను తిరస్కరించేందుకుగల కారణాలతో, కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు ముందు ఉంచుతుంది.

(3) కేంద్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా నిర్దేశించిన నమూనా, పద్ధతి, వివరాల ప్రకారం వార్షిక, ప్రత్యేక నివేదికలను సమర్పించాలి;

రాష్ట్రాలలో రాష్ట్ర కమిషనర్ నియామకం

**79.** (1) ఈ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా వైకల్యం గల వ్యక్తుల కొరకు ఒక రాష్ట్ర కమిషనర్ (ఇప్పటి నుండి ఈ చట్టంలో రాష్ట్ర కమిషనర్‌గా పిలువబడతారు)ను నియమించాలి.

www.apdhhgoa.com



(2) పునరావాసానికి సంబంధించిన విషయాలపై ప్రత్యేక పరిజ్ఞానంగాని, ఆచరణాత్మక అనుభవం లేనిదే, ఆ వ్యక్తి రాష్ట్ర కమిషనర్‌గా నియమించబడేందుకు అర్హులు కారు;

(3) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జీతాలు, అలవెన్సులు, ఇతర సేవా నిబంధనలుషరతులు (పెన్షన్, గ్రాట్యుటీ, ఇతర పదవీ విరమణ సదుపాయాలతో సహా) రాష్ట్ర కమిషనర్‌కు చెల్లించబడతాయి;

(4) రాష్ట్ర కమిషనర్‌కు విధి నిర్వహణలో సహాయపడేందుకు అవసరమైన వివిధరకాల, తరగతుల అధికారులు ఇతర సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిస్తుంది. ఇందుకు తగిన వారుగా భావించిన సిబ్బందిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

(5) అట్లు నియమించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను రాష్ట్ర కమిషనర్ పర్యవేక్షణలోను, నియంత్రణలోను నిర్వర్తిస్తారు;

(6) అధికారుల, సిబ్బంది జీతాలు, అలవెన్సులు, ఇతర సేవా నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉంటాయి;

(7) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పద్ధతిలో, 5 మందికి మించకుండా, అంగ వైకల్య రంగానికి చెందిన నిపుణులైన సభ్యులతో నియమించబడిన సలహా కమిటీ, రాష్ట్ర కమిషనర్‌కు సహాయపడుతుంది.;

**రాష్ట్ర కమిషనర్ విధులు**

**80.** రాష్ట్ర కమిషనర్ ఈ క్రింది విధులు నిర్వర్తిస్తారు:

(ఎ) గుర్తించడం: తనంతట తానుగా లేదా ఇతర విధంగా, ఏదైనా చట్టం లేదా విధానం లేదా కార్యక్రమం లేదా ప్రక్రియలు ఈ చట్టానికి అనుగుణంగా లేని యెడల, వాటిని గుర్తించి, వాటికి తీసుకోవలసిన సవరణ చర్యలకు సిఫారసు చేస్తారు.

(బి) విచారణ: తనంతట తానుగా లేదా ఇతర విధంగా, వైకల్యం గల వ్యక్తుల హక్కులకు, రక్షణలకు భంగం కలిగినప్పుడు, వాటి విషయంలో చర్యలు తీసుకునే తగిన ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గనుక విచారణ జరిపి,ఆ విషయాలపై సవరణ చర్యల గురించి సముచిత అధికారులతో వ్యవహారం జరుపుతారు.

(సి) వైకల్యం గల వ్యక్తుల హక్కుల పరిరక్షణ నిమిత్తం ఈ చట్టం క్రిందగాని, ప్రస్తుతం అమలులో వున్న ఏ చట్టము క్రిందనైనా గాని, ఉన్న సంరక్షణ/భద్రత వ్యవస్థలను సమీక్ష చేసి, వాటి సమర్ధవంతమైన అమలుకు తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేస్తారు.

(డి) వైకల్యం గల వ్యక్తుల హక్కుల వినియోగానికి అడ్డుపడే, లేక ఆ వినియోగాన్ని పరిమితం చేసే అంశాలను సమీక్ష చేసి అందుకు తగిన దిద్దుబాటు చర్యలకు సిఫారసు చేస్తారు;

(ఇ) వైకల్యం గల వ్యక్తుల హక్కుల విషయంపై అవసరమైన పరిశోధనలను స్వయంగా చేపడతారు లేదా ప్రోత్సాహిస్తారు;

(ఎఫ్) వైకల్యం గల వ్యక్తుల హక్కుల పైన, ఆ హక్కుల పరిరక్షణకుగల సంరక్షణ/భద్రతపై అవగాహనను పెంపొందిస్తారు;

(జి) ఈ చట్టంలోని నిర్దేశాలను అనుసరించి వైకల్యం గల వ్యక్తుల కొరకు ఉన్న పథకాలు, కార్యక్రమాల అమలును పరిశీలిస్తూ ఉంటారు;

(హెచ్) వైకల్యం గల వ్యక్తుల లబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగాన్ని పరిశీలిస్తూ

www.apdhhgoa.com



ఉంటారు;

(ఐ) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన యితర విధులను కూడా నిర్వర్తిస్తారు;

రాష్ట్రకమిషనర్ సిఫారసులపై తగిన అధికారుల చర్యలు

**81.** సెక్షన్ 80 క్లాజ్ (బి) ప్రకారం రాష్ట్ర కమిషనర్ ఎవరైనా అధికారికి సిఫారసులు పంపిన ప్రతిసారి, ఆ అధికారి అందుకు తగిన చర్యలు చేపట్టాలి. అంతేకాక, సిఫారసులు అందుకున్న తేదీ నుండి మూడు నెలలలోపు తాను తీసుకున్న చర్యలను రాష్ట్ర కమిషనర్‌కు వెల్లడించాలి; రాష్ట్ర కమిషనర్ ప్రతిపాదనలను, అధికారి అంగీకరించని పక్షంలో అందుకు తగిన కారణాలు వెల్లడిస్తూ ప్రధాన కమిషనర్‌కు మూడు నెలలలోపు సమాచారం అందించాలి. అదే విషయాన్ని బాధిత వ్యక్తికి కూడా తెలియజేయాలి;

రాష్ట్ర కమిషనర్ అధికారాలు

**82.** ఈ చట్ట ప్రకారం రాష్ట్ర కమిషనర్ తన విధులను అమలుపరచేందుకు సివిల్ కోర్టుకు సమానమైన అనగా 1908 సివిల్ ప్రొసీజర్ కోడ్ కిందికి వచ్చే కోర్టుకున్న అధికారాలను కలిగియుంటారు. కోర్టు అధికారులు 1908 ప్రజోపయోగ కోడ్ కింద, దాని ప్రకారమే తన దగ్గరకు వచ్చే కేసుల విషయంలో ఈ క్రింది అధికారాలను కలిగియుంటారు:-

(ఎ) సాక్షులకు సమన్లు జారీ చేసి, వారిని పిలిపించుకునే అధికారం;

(బి) అసరమైన డాక్యుమెంట్లు కనుగొనేందుకు అవసరమైన ప్రక్రియ చేపట్టడం;

(సి) కోర్టు, కార్యాలయాల నుండి అవసరమైన రికార్డులు లేదా ప్రతులను తెప్పించుకోవడం;

(డి) అఫిడవిట్‌లకు సంబంధించి సాక్ష్య ఆధారాలు సేకరించడం;

(ఇ) సాక్షులు, డాక్యుమెంటులు పరిశీలించేందుకు అవసరమైన కమిషన్‌ను వేయడం;

(2) రాష్ట్ర కమిషనర్ ముందుంచబడిన ప్రతి విచారణ భారత శిక్షాస్మృతి 193 మరియు 228 సెక్షన్‌ల ప్రకారం న్యాయ విచారణ అవుతుంది. 1973 నేర విచారణ స్మృతి XXVI వ అధ్యాయం, 195వ సెక్షన్ ప్రకారం రాష్ట్ర కమిషనర్ సివిల్ కోర్టు అధికారాలను కలిగి ఉంటారు;

రాష్ట్ర కమిషనర్ వార్షిక, ప్రత్యేక నివేదికలు

**83.** (1) రాష్ట్ర కమిషనర్ ప్రతి ఏడాది వార్షిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. అలాగే తన అభిప్రాయంలో, ఏదైనా సత్వరమైన లేదా ముఖ్యమైన విషయమైయుండి, అది వార్షిక నివేదిక వరకు వేచి పటుండే విషయం కానప్పుడు, రాష్ట్ర కమిషనర్ ఎప్పుడైనా సరే, ప్రత్యేక నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు.;

(2) రాష్ట్ర కమిషనర్ సమర్పించిన వార్షిక, ప్రత్యేక నివేదికలను, వాటిపై తీసుకున్న చర్యల వివరాలతో లేదా తీసుకోవలసిన చర్యల ప్రతిపాదనలతో, లేదా నివేదికలోని సిఫారసులను తిరస్కరించటానికి గల కారణాలతో, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ముందు (శాసన మండలి కూడా ఉన్నట్లయితే) ఉంచుతుంది;

(3) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నమూనా, పద్ధతి, వివరాల ప్రకారం వార్షిక, ప్రత్యేక నివేదికలను సమర్పించాలి;

## అధ్యాయం XIII ప్రత్యేక కోర్టు

ప్రత్యేక కోర్టు **84.** రాష్ట్ర ప్రభుత్వము, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సమ్మతితో ఈ చట్టం క్రిందికి వచ్చే నేరాల సత్వర విచారణ కోసం, ప్రత్యేక ప్రకటన ద్వారా, ఒక్కొక్క జిల్లాకు ఒక సెషన్స్ కోర్టును లేదా ఒక ప్రత్యేక కోర్టును ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తుంది.

ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ **85.**(1) ప్రతి ప్రత్యేక కోర్టుకు, రాష్ట్ర ప్రభుత్వము తన నోటిఫికేషన్ ద్వారా ఒక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కేటాయించబడమో, లేదా అడ్వకేట్‌గా ఏడు సంవత్సరాల ప్రాక్టీసు గల ఒక వ్యక్తిని ఆ కోర్టులో కేసులు వాదించేందుకు ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడమో చేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) ప్రకారం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లేక ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా నియమించబడిన వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు, వేతన ప్యాకేజిని తప్పక పొందుతారు.

## అధ్యాయం XIV వైకల్యం గల వ్యక్తుల జాతీయ నిధి

వైకల్యంగల వ్యక్తుల జాతీయ నిధి 6 ఆఫ్ 1890 **86.**(1) వైకల్యం గల వ్యక్తుల కొరకు ఒక నిధి ఏర్పాటు చేయబడుతుంది. దానిని 'వైకల్యం గల వ్యక్తుల కొరకు జాతీయ నిధి' అని పిలుస్తారు. దానిలో ఈ క్రింది మొత్తాలను జమ చేస్తారు:–

(ఎ) నోటిఫికేషన్ నెం. ఎస్.ఒ.573(ఇ), తేదీ ఆగస్టు 11, 1983 ప్రకారం వైకల్యం గల వ్యక్తుల నిధి క్రింద, మరియు నోటిఫికేషన్ నెం.30–03/2004–డిడిII తేదీ నవంబర్ 21, 2006 చారిటబుల్ ఎండోమెంటు 1890చట్టం ప్రకారం వైకల్యం గల వ్యక్తుల సాధికారత ట్రస్టు క్రింద, అందుబాటులో ఉన్న అన్ని మొత్తాలను;

(బి) గౌరవనీయమైన సుప్రీంకోర్టు సివిల్ అప్పీలు నెం.లు. 4655 మరియు 5218 ఆఫ్ 2000 తేదీ 16 ఏప్రిల్, 2004 తీర్పు ప్రకారము బ్యాంకులు, కార్పొరేషన్‌లు, ఆర్థిక సంస్థల చేత చెల్లించదగిన అన్ని మొత్తాలను;

(సి) గ్రాంట్లు, బహుమతులు, విరాళాలు, దానాలు, బదిలీల స్వీకరించబడిన అన్ని మొత్తాలను;

(డి) కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌తో సహా అన్ని మొత్తాలను ;

(ఇ) కేంద్రం ప్రభుత్వం నిర్ణయించిన ఏ యితర వనరుల నుండి అయినా వచ్చే మొత్తాలను;

(2) వైకల్యం గల వ్యక్తుల నిధిని నిర్దేశించబడిన విధంగా వినియోగించి నిర్వహించాలి;

ఖాతాలు మరియు ఆడిట్ **87.**(1) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్‌ను సంప్రదించి, వారు నిర్దేశించిన నమూనాలో, ఆదాయ, వ్యయ ఖాతాలతో కూడిన వార్షిక ఆర్థిక నివేదికను రూపొందించడం కోసం, కేంద్ర ప్రభుత్వం, నిధికి సంబంధించిన సక్రమమైన ఖాతాలను, యితర సంబంధిత రికార్డులను నిర్వహిస్తూ ఉంటుంది;

(2) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్ పేర్కొన్న విధంగా తగిన సమయాలలో జాతీయ నిధికి చెందిన ఖాతాలను ఆడిట్ చేయించాలి. ఆడిట్‌కు అయ్యే ఖర్చును జాతీయ నిధి నుండి భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్‌కు చెల్లించాలి;

(3) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్ గాని, జాతీయ నిధికి సంబంధించిన ఖాతాలను ఆడిట్ చేసేందుకు అతని చేత నియమింపబడిన వ్యక్తిగాని ఆడిట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆడిట్ విషయంలో ఉండే అదే హక్కులు, ప్రత్యేక అధికారాలు, అధికారం కలిగి ఉంటారు. ప్రత్యేకించి నిధికి సంబంధించిన అకౌంటు

www.apdhhgoa.com



పుస్తకాలు, సంబంధిత రసీదులు, ఇతర డాక్యుమెంట్లు పత్రాలు వీటన్నిటినీ సమర్పించమని కోరే అధికారాన్ని, నిధికి సంబంధించిన ఏ కార్యాలయాన్ని అయినా తనిఖీ చేసే హక్కును కలిగి ఉంటారు.

(4) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్ గాని, తన తరపున ఆయన చేత నియమింపబడిన ఏ ఇతర వ్యక్తిగాని ధృవీకరించిన (సర్టిఫై చేసిన) నిధి ఖాతాతోపాటు, ఆడిట్ నివేదికను, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట ఉభయ సభల ముందు ఉంచుతుంది;

## అధ్యాయం XV వైకల్యం గల వ్యక్తుల రాష్ట్ర నిధి

వైకల్యంగల వ్యక్తుల కొరకు రాష్ట్ర నిధి

**88.** (1) వైకల్యం గల వ్యక్తుల కొరకు ఒక నిధి రాష్ట్ర ప్రభుత్వంచేత రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఏర్పాటు చేయబడుతుంది.

(2) రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వైకల్యం గల వ్యక్తుల రాష్ట్ర నిధి వినియోగించబడి, నిర్వహించబడుతుంది;

(3) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్‌ను సంప్రదించి, వారు నిర్దేశించిన నమూనాలో, ఆదాయ వ్యయ ఖాతాలతో కూడిన వార్షిక ఆర్థిక నివేదికను రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధికి సంబంధించిన సక్రమమైన ఖాతాలను, యితర సంబంధిత రికార్డులను నిర్వహిస్తూ ఉంటుంది;

(4) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్ పేర్కొన్న విధంగా తగిన సమయాలలో రాష్ట్ర నిధికి చెందిన ఖాతాలను ఆడిట్ చేయించాలి. ఆడిట్ అయ్యే ఖర్చును రాష్ట్ర నిధి నుండి భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్‌కు చెల్లించాలి;

(5) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్ గాని, రాష్ట్ర నిధికి సంబంధించిన ఖాతాలను ఆడిట్ చేసేందుకు అతని చేత నియమింపబడిన వ్యక్తిగాని ఆడిట్‌కు సంబంధించి, ప్రభుత్వ ఖాతాల ఆడిట్ విషయంలో వుండే అదే హక్కులు, ప్రత్యేక అధికారము, అధికారాలు కలిగి ఉంటారు. ప్రత్యేకించి,రాష్ట్ర నిధికి సంబంధించిన అకౌంటు పుస్తకాలు, సంబంధిత రసీదులు, ఇతర డాక్యుమెంట్లు, పత్రాలు – వీటన్నిటినీ సమర్పించమని కోరే, రాష్ట్ర నిధికి సంబంధించిన ఏ కార్యాలయాన్ని అయినా తనిఖీ చేసే హక్కును కలిగి ఉంటారు.

(6) భారత కంట్రోలర్–ఆడిటర్ జనరల్‌గాని, ఆయన చేత నియమింపబడిన ఏ యితర వ్యక్తిగాని (సర్టిఫైచేసిన) ధృవీకరించిన రాష్ట్ర నిధి ఖాతాతో పాటు, ఆడిట్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర శాసనసభ,శాసన మండలి(శాసన మండలి కూడా ఆ రాష్ట్రంలో ఉన్నట్లయితే) ముందు ఉంచుతుంది;

## అధ్యాయం XVI నేరాలు మరియు అపరాధ రుసుములు

చట్టం నిర్దేశించిన నిబంధనల ఉల్లంఘనకు శిక్ష

**89.** ఈ చట్టం నిర్దేశించిన ఆదేశాలను, ఆ చట్టం క్రింద రూపొందించబడిన నిబంధనలను ఏ వ్యక్తి అయినా ఉల్లంఘించిన పక్షంలో, మొదటిసారిగా రూ. 10,000 వరకు జరిమానా విధించడం, మరోసారి నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో రూ. 50 వేలకు తక్కువ కాకుండా రూ. 5 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుంది;

కంపెనీల నేరాలు

**90.** (1) ఈ చట్టం నిర్దేశించిన నేరాలకు ఏదైనా కంపెనీ పాల్పడిన పక్షంలో, నేరం చేసిన సమయంలో కంపెనీకి బాధ్యుడుగా ఉన్న వ్యక్తి, కంపెనీ నిర్వహకుడుగా ఉన్న ప్రతి వ్యక్తి,

www.apdhhgoa.com



కంపెనీ వ్యవహారాలు చూసే వ్యక్తితో పాటు కంపెనీ కూడా నేరానికి బాధ్యులుగా ఎంచబడతారు. చట్టపరమైన, న్యాయపరమైన చర్యలకు లోనై, తదనుగుణంగా శిక్షలకు గురియవుతారు.

ఏ వ్యక్తి అయిన నేరం తనకు తెలియకుండా జరిగిందనిగాని, నేరం జరగకుండా నివారించటానికి తాను తన విచక్షణనంతా ఉపయోగించనట్లు గాని రుజువు చేస్తే, ఈ చట్టం క్రింద శిక్షార్హమైన నేరమైనప్పటికీ, ఈ సబ్ సెక్షన్ ఆ వ్యక్తిని అట్టి శిక్షకు గురిచేయదు.

(2) సబ్ సెక్షన్ (1)లో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టం ప్రకారం ఏదైనా కంపెనీ నేరం చేసి, ఆ కంపెనీ డైరెక్టర్, మేనేజర్, కార్యదర్శి లేక ఇతర ఏ అధికారి యొక్క నిర్లక్ష్యంచేత, లేదా సమ్మతి, సహకారాలచేత నేరం జరిగినట్లు రుజువైతే, ఆ డైరెక్టర్, మేనేజర్, కార్యదర్శి లేక యితర అధికారి నేరస్తులుగా ఎంచబడి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలను ఎదుర్కొని, శిక్షలకు గురి అవుతారు.

వివరణ : ఈ సెక్షనులోని పదాల అర్థాలు:-

(ఎ) 'కంపెనీ' అనగా ఏదైనా కార్పొరేట్ సంస్థ లేదా కంపెనీ, లేదా వ్యక్తులతో కూడిన అసోసియేషన్. మరియు;

(బి) "డైరెక్టర్" అనగా సంస్థకు సంబంధం కలిగి, ఆ సంస్థలో పాలిభాగస్తుడు.

కనీస వైకల్యంగల వ్యక్తులకు ఉద్దేశించబడిన లబ్ధిని మోసపూరితంగా పొందినందుకు శిక్ష

**91.** కనీస వైకల్యం గల వ్యక్తులకు చెందవలసిన ఏ లబ్ధినైన, ఎవరైనా మోసపూరితంగా పొందడం లేదా పొందడానికి ప్రయత్నించడం చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా రూ.లక్ష వరకు జరిమానా లేదా రెండూ కలిసిన శిక్షకు పాత్రులవుతారు.

అణచివేత నేరాలకు శిక్ష

**92.** ఎవరైతే -(ఎ) వైకల్యం గల ఏ వ్యక్తినైనా కించపరిచే ఉద్దేశంతో, ఏ స్థలంలోనైనా, బహిరంగంగానైనా ఉద్దేశపూర్వకంగా అవమానించినా, భయపెట్టినా;

(బి) వైకల్యం గల ఏ వ్యక్తినైనా అగౌరవపరిచే ఉద్దేశంలో దాడి లేదా బలప్రయోగం చేయడం, లేదా వైకల్యం గల మహిళ మాన మర్యాదలను భంగపరచినా;

(సి) వైకల్యం గల వ్యక్తిపై పెత్తనం చేయడం లేదా అణచివేయడం, ఆ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా ఆహారాన్ని లేదా పానీయాలను ఇవ్వడానికి నిరాకరించడం;

(డి) వైకల్యం గల మహిళ లేదా బాలలపై పెత్తనం చెలాయిస్తూ, తన ఆధిపత్యాన్ని వినియోగించి ఆ వ్యక్తిపై లైంగిక దాడి చేయడం లేదా లైంగికంగా వాడుకోవడం;

(ఇ) వైకల్యం గల వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా గాయ పరచడం, ఆ వ్యక్తి యొక్క అవయవం లేదా భావాలపై దాడి చేసి వాటికి హాని కలిగించడం, అలాగే ఆ వ్యక్తికి ఊతమిచ్చే ఏ పరికరాన్ని అయినా ధ్వంసం చేయడం.

(ఎఫ్) వైకల్యం గల మహిళలకు తీవ్ర వైకల్యం కారణంగా గుర్తింపు పొందిన వైద్యుని అభిప్రాయంలోను, ఆమె సంక్షరకుని అనుమతితో మినహా, ఆమె అనుమతి లేకుండా గర్భం తొలగించే వైద్య కార్యక్రమాలను చేసినా, నిర్వహించినా, చేయమని అడిగినా; వారు శిక్షార్హులు. వారికి కనీసం 6 నెలల నుండి ఐదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానాతో పాటు విధించబడుతుంది.

సమాచారం ఇవ్వడంలో వైఫల్యానికి శిక్ష

**93.** ఈ చట్ట నిర్దేశాలు లేదా ఈ చట్ట ప్రకారం యివ్వబడిన మార్గదర్శకాల మేరకు ఎవరైనా,

www.apdhhgoa.com



ఏదైనా పుస్తకం, ఖాతా, ఇతర డాక్యుమెంట్లు, స్టేట్‌మెంటులు, సమాచారం, ఇతర వివరాలు ఇవ్వడంలోను, ఏదైనా ప్రశ్నకు జవాబివ్వడంలోను, విఫలమైన పక్షంలో వారు శిక్షార్హులు. వారు ప్రతి నేరానికి రూ. 25 వేల వరకు జరిమానా చెల్లించాలి, వారి వైఫల్యము, నిరాకరణ కొనసాగితే, వారికి మొదటి జరిమానా విధించిన నాటి నుండి వారు ప్రతి రోజు వెయ్యి రూపాయలు అదనపు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వం వెనుకటి శిక్షలు

**94.** తగిన ప్రభుత్వం విధించిన గతంలో శిక్షగాని, లేదా ఆ ప్రభుత్వం తరుపున ఎవరైనా అధికారి చేసిన ఫిర్యాదుగాని ఉంటే తప్ప, ఈ అధ్యాయం క్రింద, తగిన ప్రభుత్వపు ఏ ఉద్యోగి అయినా నేరానికి పాల్పడినట్లు నేరారోపణ జరిగితే, ఏ కోర్టూ దానిని పరిగణనలోనికి తీసుకోదు;

ప్రత్యామ్నాయ శిక్షలు

**95.** ఈ చట్టం లేదా కేంద్ర, రాష్ట్ర ఇతర చట్టాల ప్రకారం గాని లేదా ప్రస్తుతం అమలులో ఉన్న ఏ ఇతర చట్టాల ప్రకారం గాని శిక్షార్హమైన నేరమయ్యే చర్య లేదా అశ్రద్ధ జరిగితే, అట్టి నేరానికి పాల్పడినట్లు రుజువైన నేరస్తుడు, ఏ చట్టం క్రింద అధికతర శిక్షవుందో, ఆ శిక్షను పొందుతాడు/ పొందుతుంది.

## అధ్యాయం XVII ఇతరములు

ఇతరచట్టాల అన్వయానికి ఆటంకంలేదు

**96.** ఈ చట్టపు నిర్దేశాలు ప్రస్తుతం అమలులో ఉన్న ఏ ఇతర చట్టాల నిర్దేశాలకు వ్యతిరేకం కాదు. దానికి బదులు ఆ చట్టాల నిర్దేశాలకు అదనం అవుతాయి;

మంచి నమ్మకంతో చేయబడిన చర్యలకు రక్షణ

**97.** ఈ చట్టం ప్రకారంగాని, దీనిలోని నిబంధనలకు అనుగుణంగా కాని, మంచి నమ్మకంతోగాని, అలాంటి సదుద్దేశంతోగాని చేయబడిన ఏ చర్య విషయాలను సంబంధిత ప్రభుత్వంపై గాని, ఆ ప్రభుత్వ అధికారులపై గాని, ప్రధాన కమిషనర్ లేదా రాష్ట్ర కమిషనర్ లేదా వారి అధికారులు, ఉద్యో గులపైన గాని కేసు, విచారణ, ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టబడవు.

ఇబ్బందులను తొలగించే అధికారం

**98.**(1) ఈ చట్టంలోని నిర్దేశాలను అమలు చేసేందుకు ఏదైనా యిబ్బంది ఉత్పన్నమైనప్పుడు, కేంద్ర ప్రభుత్వంతన ఉత్తర్వుల ద్వారా, ప్రభుత్వ ఆధికారిక గెజెట్‌లో ప్రచురించడం ద్వారా ఈ చట్టానికి వ్యతిరేకంకాని ఆదేశాలను, మార్గదర్శకాలను, పై యిబ్బందిని తొలగించేందుకు అవసరమని, అనుకూలమని తాను భావించినవి జారీ చేయవచ్చును. ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి రెండు సంవత్సరముల ముగిసిన తరువాత ఈ సెక్షన్ క్రింద పైన చెప్పిన ఆదేశాలేవీ జారీ చేయరాదు.

(2) ఈ సెక్షన్ క్రింద చేయబడిన ప్రతి ఆదేశము, చేయబడిన వెంటనే లేదా వీలైనంత త్వరగా, పార్లమెంటు ఉభయ సభల ముందు ప్రవేశ పెట్టబడాలి;

షెడ్యూలు సవరించే అధికారం

**99.**(1) సంబంధిత/తగిన ప్రభుత్వం చేసిన సిఫారసులను బట్టి గాని, అవేమీ లేకుండాగాని, కేంద్ర ప్రభుత్వం, షెడ్యూలుకు సవరణలు చేయడం అవసరము, సౌలభ్య వంతము అని భావించిన యెడల, ప్రకటన ద్వారా ఆ సవరణలు చేయవచ్చును. ఆ ప్రకటన వెలువడినప్పటి నుండి, ఆ సవరణలు జరిగినట్లుగా అంగీకరించబడుతుంది.

(2) అట్టి ప్రకటనను, ప్రచురించిన వెంటనే లేదా వీలైనంత త్వరగా పార్లమెంటు ఉభయ సభల ముందుంచాలి.

www.apdhhgoa.com



నిబంధనలు చేయుటకు కేంద్ర ప్రభుత్వ అధికారం

**100.**(1) గత ప్రచురణల పరిస్థితిని బట్టి కేంద్ర ప్రభుత్వము నోటిఫికేషన్ ద్వారా ఈ చట్టపు అమలును ముందుకు తీసుకుపోవటానికి అవసరమైన నిబంధనలను రూపొందిస్తుంది.

(2) పైన చెప్పిన సాధారణ అధికారాలకు వ్యతిరేకం కాకుండా, ఈ క్రింద పేర్కొనబోతున్న అన్ని లేదా ఏవైనా విషయాలకు, ప్రత్యేకంగా ఆ నిబంధనలు వర్తిస్తాయి:–

(ఎ) సెక్షన్ 6 సబ్ సెక్షన్ (2) ప్రకారం వైకల్యంపై పరిశోధన కమిటీని ఏర్పాటు చేసే విధానం;

(బి) సెక్షన్ 21 సబ్ సెక్షన్ (1) ప్రకారం సమాన అవకాశాల విధానాన్ని ప్రకటించే పద్ధతి;

(సి) సెక్షన్ 22 సబ్ సెక్షన్ (1) ప్రకారం ప్రతి సంస్థ రికార్డులు పొందుపరచే నమూనా మరియు పద్ధతి;

(డి) సెక్షన్ 23 సబ్ సెక్షన్ (3) ప్రకారం ఫిర్యాదుల స్వీకరణ చర్యల అధికారి, ఫిర్యాదుల రిజిష్టరును నిర్వహించే విధానం;

(ఇ) సెక్షన్ 36 ప్రకారం ప్రత్యేక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌కు సంస్థలు సమాచారాన్ని అందించే, దానిని తిరిగి పొందే పద్ధతి;

(ఎఫ్) సెక్షన్ 38 సబ్ సెక్షన్ (2) ప్రకారం అంచనా బోర్డు సభ్యుల కూర్పు, సెక్షన్ 38 సబ్ సెక్షన్ (3) ప్రకారం అంచనా బోర్డు అంచనాలు వేసే విధానం;

(జి) సెక్షన్ 40 ప్రకారం వైకల్యం గల వ్యక్తుల అందుబాటు/సౌలభ్య ప్రమాణాలకు సంబంధించిన నిబంధనలు;

(హెచ్) సెక్షన్ 58 సబ్ సెక్షన్ (2) ప్రకారం అంగవైకల్య ధృవీకరణ సర్టిఫికెట్ నమూనా, మరియు సబ్ సెక్షన్ (1) ప్రకారం అంగవైకల్య సర్టిఫికెట్ పొందేందుకు దరఖాస్తు చేసుకునే పద్ధతి;

(ఐ) సెక్షన్ 61 సబ్ సెక్షన్ (6) ప్రకారం కేంద్ర సలహా బోర్డున నామినేట్ చేయబడిన సభ్యులకు చెల్లించే అలవెన్సులు;

(జె) సెక్షన్ 64 ప్రకారం కేంద్ర సలహా బోర్డు సమావేశాలలో వ్యవహారాల నిర్వహణా పద్ధతిలో పాటించవలసిన నిబంధనలు;

(కె) సెక్షన్ 74 సబ్ సెక్షన్ (4) ప్రకారం ప్రధాన కమిషనర్, కమిషనర్‌ల జీతాలు, అలవెన్సులు, ఇతర సేవా షరతులు;

(ఎల్) సెక్షన్ 74 సబ్ సెక్షన్ (7) ప్రకారం ప్రధాన కమిషనర్ యొక్క సిబ్బంది, అధికారులకు జీతాలు, అలవెన్సులు ఇతర సేవా షరతులు;

(ఎం) సెక్షన్ 74 సబ్ సెక్షన్ (8) ప్రకారం సలహా కమిటీలో నిపుణుల కూర్పు, నియామకం;

(ఎన్) సెక్షన్ 78 సబ్ సెక్షన్ (3) ప్రకారం ప్రధాన కమిషనర్ సమర్పించవలసిన వార్షిక నివేదికకు నమూనా, దానిలోని అంశాలు, నివేదిక తయారుచేసే విధానం;

(ఒ) సెక్షన్ 86 సబ్ సెక్షన్ (2) క్రిందికి వచ్చే నిధి నిర్వహణ, వినియోగాలకు సంబంధించిన ప్రక్రియలు, పద్దతులు;

(పి) సెక్షన్ 87 సబ్ సెక్షన్ (1) ప్రకారం నిధులకు సంబంధించిన ఖాతాల తయారీకి నమూనా;

3) ఈ చట్టం క్రింద చేయబడిన ప్రతి నిబంధన, అది చేయబడిన వెనువెంటనే పార్లమెంటు

సమావేశం జరుగుతున్న సమయంలో ఉభయ సభల ముందుంచబడాలి. ఒక సెషన్ లేదా రెండు లేదా అంతకన్నా ఎక్కువ వరుస సెషన్‌లలో, మొత్తం మీదా 30 రోజులలో, ఒక సెషన్ ముగిసిపోతే ఆ వెంటనే వచ్చే మరో సెషన్‌లో లేక వరస సెషన్‌లలో (ముందుగా చెప్పినట్లు,) ఉభయ సభలు ఆ నిబంధనలో మార్పుకు, లేదా నిబంధన వద్దని అంగీకరించాలి. ఆ పై మార్పుచేసిన నిబంధన అమలులోకి వస్తుంది. నిబంధన వద్దనుకుంటే రాదు. అయితే నిబంధనలో మార్పు కాని, రద్దుకాని అంతకు ముందు చేయబడిన నిబంధన యొక్క చట్ట బద్ధతకు వ్యతిరేకం కాకుడదు.

**నిబంధనలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు**

**101.** (1) రాష్ట్ర ప్రభుత్వం గత ప్రచురణల పరిస్థితికి అనుగుణంగా నోటిఫికేషన్ ద్వారా, ఈ చట్టపు నిర్దేశాలకు అనుగుణంగా, ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి 6 నెలల లోపల నిబంధనలు చేయవచ్చును.

(2) పైన చెప్పిన సాధారణ అధికారాలకు వ్యతిరేకం కాకుండా, ఈ క్రింద పేర్కొనబోతున్న అన్ని లేదా ఏవైనా విషయాలకు ఆ నిబంధనలు వర్తిస్తాయి:–

(ఎ) సెక్షన్ 5 సబ్ సెక్షన్ (2) ప్రకారం వైకల్యంపై పరిశోధన కమిటీని నియమించే విధానం;

(బి) సెక్షన్ 14 సబ్ సెక్షన్ (1) ప్రకారం పరిమిత సంరక్షకుని ఏర్పాటు చేసే విధానం;

(సి) సెక్షన్ 51 సబ్ సెక్షన్ (1) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే నమూనా, మరియు విధానం;

(డి) సెక్షన్ 51 సబ్ సెక్షన్ (3) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందేందుకు సంస్థలు కల్పించవలసిన వసతులు, కలిగి యుండవలసిన ప్రమాణాలు;

(ఇ) సెక్షన్ 51 సబ్ సెక్షన్ (4) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌తో జతపరచబడే షరతులు, సర్టిఫికెట్ యొక్క నమూనా – – వీటిని బట్టి, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చెల్లుబాటు;

(ఎఫ్) సెక్షన్ 51 సబ్ సెక్షన్ (7) ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు కొరకు చేసుకున్న దరఖాస్తుపై చర్య తీసుకునే కాలపరిమితి;

(జి) సెక్షన్ 53 సబ్ సెక్షన్ (1) ప్రకారం అప్పీలు చేసుకునేందుకు కాలపరిమితి;

(హెచ్) సెక్షన్ 59 సబ్ సెక్షన్ (1) ప్రకారం ధృవీకరించు అధికారులకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకునేందుకు కాలము, విధానం మరియు, సెక్షన్ 59 సబ్ సెక్షన్ (2) ప్రకారం అటువంటి అప్పీలుపై నిర్ణయం తీసుకోవలసిన విధానం;

(ఐ) సెక్షన్ 67 సబ్ సెక్షన్ (6) ప్రకారం రాష్ట్ర సలహా బోర్డు నామినేట్‌చేయబడిన సభ్యులకు చెల్లించవలసిన అలవెన్సులు;

(జె) సెక్షన్ 70 ప్రకారం రాష్ట్ర సలహా బోర్డు సమావేశాలలో వ్యవహారాలు జరుపుటకు నిబంధనలు, పద్ధతులు;

(కె) సెక్షన్ 72 ప్రకారం జిల్లా స్థాయి కమిటీ కూర్పు విధులు;

(ఎల్) సెక్షన్ 79 సబ్ సెక్షన్ (3) ప్రకారం రాష్ట్ర కమిషనర్ జీతభత్యాలు,సేవా షరతులు;

(ఎం) సెక్షన్ 79 సబ్ సెక్షన్ (3) ప్రకారం, రాష్ట్ర కమిషనర్‌తో పనిచేసే అధికారులు, సిబ్బంది యొక్క

జీతాలు, భత్యాలు,సేవా షరతులు;

(ఎన్) సెక్షన్ 79 సబ్ సెక్షన్ (7) ప్రకారం సలహా కమిటీలో నిపుణుల కూర్పు, వారి నియామక విధానం;

(ఒ) సెక్షన్ 83 సబ్ సెక్షన్ (3) ప్రకారం రాష్ట్ర కమిషనర్ రూపొందించే వార్షిక, ప్రత్యేక నివేదికల నమూనా, అందలి అంశాలు, వాటిని తయారుచేసే విధానం;

(పి) సెక్షన్ 85 సబ్ సెక్షన్ (2) ప్రకారం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేదా ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదికి చెల్లించవలసిన ఫీజు లేదా వేతనము/భృతి;

(క్యూ) సెక్షన్ 88 సబ్ సెక్షన్ (2) ప్రకారం రాష్ట్ర నిధుల వినియోగం, మరియు నిర్వహణ విధానం, సబ్ సెక్షన్ (1) ప్రకారం వైకల్యంపై రాష్ట్ర నిధి ఏర్పాటు విధానం,

(ఆర్) సెక్షన్ 88 సబ్ సెక్షన్ (3) ప్రకారం వైకల్యం గల వ్యక్తుల రాష్ట్ర నిధి ఖాతాలను తయారుచేసే విధానం;

(3) ఈ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతి నిబంధన, రూపొందించబడిన వెంటనే లేదా వీలైనంత త్వరలో రాష్ట్ర శాసనసభలో ఎక్కడైతే ఉభయ సభలు ఉంటాయో, ఆ ఉభయ సభల ముందు, లేకపోతే విధానసభ ముందు ఉంచాలి;

**ఉపసంహరణ పొదుపు** **102 (1)** వైకల్యం గల వ్యక్తుల(సమాన అవకాశాల హక్కుల సంరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యం) చట్టం, 1995 యిందుమూలంగా రద్దుచేయబడినది; (2) పైచట్టం రద్దుచేయబడినప్పటికీ, ఆ చట్టం క్రింద చేయబడిన క్రియ, లేదా చేపట్టబడిన ఏ చర్యఅయినా, ఈ చట్టంలో వాటికి అన్వయింపబడే నిర్దేశాలకనుగుణంగా చేయబడినట్లు లేదా చేపట్టబడినట్లు అవుతుంది.

## షెడ్యూలు ( సెక్షన్ 2 క్లాజు (జెడ్‌సి) చూడండి) నిర్దిష్ట వైకల్యం

### 1)శారీరక వైకల్యం:

### ఎ. కదలికల వైకల్యం

(కండర – అస్థికల లేదా / మరియు నాడీమండల వ్యవస్థ వైకల్యంవల్ల ఒకవ్యక్తి తన యొక్క అవయవాల యొక్క కదలికకు సంబంధించి, నిర్దిష్ట చర్యలు చేయడంలో అసమర్థత) ఇంకా క్రింద తెలిపిన వైకల్యాలు కూడా ఈ కోవకు చెందుతాయి.

(ఎ) "కుష్టువ్యాధి నయగ్రస్తులు" అనగా కుష్టువ్యాధి నయమైనప్పటికీ, ఈ క్రింది బాధలను కలిగినవారు; (i) చేతులలో, పాదాలలో స్పర్శ కోల్పోవడం, బయటికి కనిపించే వైకల్యం లేకుండానే కన్ను,కనురెప్పలు కదలికలు కోల్పోవడం; (ii) బయటికి కనిపించే అవయవలోపం, కదలిక లోపం ఉన్నప్పటికీ, చేతులలో, పాదాలలో తగినంత కదలికలు కలిగి, జీవనోపాధి కార్యకలాపాలు సాధారణ ఆర్థిక కార్యకలాపాలు చేయగలగడం;
(iii) తీవ్ర శారీరక వైకల్యంతోపాటు వయస్సు పైబడడం వల్ల అతను లేదా ఆమె ఎటువంటి లాభదాయకమైన వృత్తి చేసుకోలేకపోవడం, "కుష్టువ్యాధి నయగ్రస్తులు" పదాన్ని ఈ విధంగా అర్థం చేసుకోవాలి.

(బి) "మెదడు పక్షవాతం" అనగా మెదడులోని ఒక లేదా మరికొన్ని నిర్దిష్ట భాగాలు దెబ్బతినడంవల్ల, కండరాల సమన్వయము, శారీరక కదలికలపై ప్రభావం పడటం. ఇది సాధారణ పుట్టుక సమయంలో కాని, పుట్టినవెంటనే కాని జరుగుతుంది.

(సి) "మరుగుజ్జు" అనగా వైద్యపర లేదా జన్యుపర లోపాట కారణంగా, ఒక వయోజనుని ఎత్తు 4 అడుగుల 10 అంగుళాలు

(147 సెంటీమీటర్లు) కాని లేదా అంతకన్నా తక్కువగాని ఉండటం;

(డి) "మస్కులర్ డిస్ట్రోఫీ" (కండరాల బలహీనత) అనగా వంశపారంపర్య జన్యుపరమైన కండరాల వ్యాధి. ఇది మానవశరీరాన్ని కదిలించే కండరాలను బలహీనపరుస్తుంది. కండరాల బలహీనత గల వ్యక్తి తన జన్యువులలో సరికాని మరియు లోపించిన సమాచారంవల్ల, ఆరోగ్యవంతమైన కండరాలు బలహీనపడటం, కండరాల ప్రొటీన్లలో లోటు / లోపం, కండర కణాలు, కణజాలు మృతిచెందడం ఈ వైకల్యపు లక్షణాలు,

(ఇ) "యాసిడ్ దాడి బాధితులు" అనగా హింసాయుత దాడితో యాసిడ్ లేదా ఇతర రసాయన పదార్థాలు పోయడం ద్వారా రూప వికృతి పొందినవ్యక్తి;

**బి. అంధత్వం / దృష్టిలోపం:**

(ఎ) "అంధత్వం" అనగా సరిదిద్దగల పూర్తి ప్రయత్నం తరువాత, ఓ వ్యక్తి క్రింది స్థితిని కలిగి ఉండుట:-

(i) పూర్తిగా దృష్టిలోపం , లేదా

(ii) సవరణ కోసం చేసిన అన్ని ప్రయత్నాల తర్వాత కూడా, కొంచెం మెరుగనుకుంటున్న కంటిలో దృష్టి 3/60 కన్నా, లేదా 10/200 (స్నెలెన్) కన్నా తక్కువగా ఉంటే లేదా

(iii) దృష్టి క్షేత్రం పరిమితి 10 డిగ్రీలకన్నా తక్కువ కోణంలో ఉండడం.

(బి) "తక్కువ కనుచూపు" అనగా ఒక వ్యక్తి చూపు ఈ క్రింది వాటిలో ఏదో ఒక స్థితిలో ఉండటం:-

(i) సవరణ కోసం చేసిన అన్ని ప్రయత్నాల కొంచెం మేలనుకుంటున్న కంటికి కనుచూపు 6/18 మించుండా; లేదా

(i) సవరణ కోసం చేసిన అన్ని ప్రయత్నాల కొంచెం మేలనుకుంటున్న కంటికి కనుచూపు 6/18 మించుండా; లేదా 20/60 కంటే తక్కువ నుండి 3/60 వరకూ వుంటే; లేదా 10/200 (స్నెలెన్) వరకు ఉండటం;

(ii) దృష్టి క్షేత్ర పరిమితి 40 డిగ్రీలకన్నా తక్కువ నుండి 10 డిగ్రీల వరకు గల కోణంలో ఉండటం;

**సి. వినికిడి లోపం లేదా బధిరత్వం:-**

(ఎ) "బధిరత్వం' అనగా రెండు చెవులలో శబ్ద తరంగాల ఫ్రీక్వెన్సీలలో 70 డిబి వినికిడి శక్తిని కోల్పోవడం;

(బి) 'వినికిడి భారంగా ఉన్నవ్యక్తి' అనగా రెండు చెవులలో శబ్ద తరంగాల ఫ్రీక్వెన్సీలలో 60 డిబి నుండి 70 డిబి వినికిడి శక్తి లోపాన్ని కలిగి వుండటం;

డి. "మాట మరియు భాష వైకల్యం" అనగా అవయవాలు, నరాలకు సంబంధించిన కారణాలవల్ల, ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ, మాట, భాషలకు సంబంధించిన అవయవ భాగాలపై లరింజెక్టమీ ఆపరేషన్ మరియు అఫాషియా వంటి పరిస్థితుల ప్రభావం వల్ల శాశ్వతంగా మాట, భాషల వైకల్యం కలగడం;

2. మేధో వైకల్యం అనగా, ఆలోచన, నేర్చుకొనుట, సమస్యలు పరిష్కరించుట వంటి మేధోపరమైన పనులలో వైకల్యం, మరియు అనుదిన సాంఘిక, ఆచరణాత్మక / క్రియాపరమైన అనేక నైపుణ్యాలకు సంబంధించిన ప్రవర్తనా సరళిలో చెప్పుకోదగిన పరిమితి మరియు క్రింద తెలిపినది.

(ఎ) "నేర్వడంలో నిర్దిష్ట వైకల్యం" అనగా గ్రహించడం, మాట్లాడడం, చదవడం, రాయడం, పలకడం, లెక్కలు చేయడంలో కష్టంతో పాటు గ్రహించే వైకల్యం, పదాలు అక్షరాలు గుర్తించి నేర్చుకోలేకపోవడం, పలకలేకపోవడం, రాయలేకపోవడం, లెక్కించలేకపోవడం, నత్తి, వృద్ధిని మందగింపజేసే అపేషియా వంటి స్థితులు – వీటన్నిటివల్ల భాషను గ్రహించలేకపోవడం, మాటలను, రాతను గ్రహించలేకపోవడం మొదలైన వైవిధ్య భరితమైన స్థితులు; (అవగాహన వైకల్యం సంబంధించిన

డిస్‌లెక్సియా; డిస్‌గ్రాఫియా, డిస్ కాల్కులియా మొదలగునవి)

(బి) "ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిజార్డర్" అనగా జన్మించిన మూడు ఏళ్లలోపు పిల్లలలో నరాల అభివృద్ధిలొ విలక్షణంగా కనిపించే వైకల్యం ఇది వ్యక్తులలో వ్యక్తపరచే శక్తిపై, సంబంధాలను అర్థంచేసుకునే శక్తిపై, సంబంధాలను నెరపే శక్తిపై ప్రభావం చూపి, అసాధారణ లేదా మూసపద్ధతిలో తీరు తెన్నులకు, ప్రవర్తనలకు దారితీస్తుంది.

**3. మానసిక ప్రవర్తన వైకల్యం:-**

"మానసిక రుగ్మత" అనగా, సాధారణ జీవనానికి కావలసిన సామర్థ్యంలో, వాస్తవాన్ని గుర్తించే సామర్థ్యంలో, ప్రవర్తనలో, విచక్షణలో తీవ్రమైన వైకల్యంవల్ల గ్రహణలో, మానసిక స్థితిలో, ఆలోచనలో, తెలిపిన విషయాలను క్రమపరచుకోవడంలో, జ్ఞాపకశక్తిలో అత్యంత అస్తవ్యస్త స్థితి వస్తుంది.అయితే ఒక వ్యక్తి, మేథస్సు యొక్క నిదానింప బడిన, అసంపూర్ణమైన అభివృద్ధి, మామూలుకన్నా తక్కువ మేథస్సు కలిగిన బుద్ధిమాంద్యత ఈ కోవకు చెందదు.

**4. ఈ క్రింది కారణాల వైకల్యం:**

(ఎ) నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక స్థితులు, ఈ క్రింది విధంగా ఉంటాయి:-

i) "మల్టిపుల్ స్కెరేసిస్" అనగా నరాల తొడుగు (పై పొర) చుట్టూ నరాల కణాలలో పొడుగైన దారంవలె ఏర్పడి మెదడు, వెన్నుపామును పాడుచేసే ఓ నాడీమండల వాపువ్యాధి, ఈ వ్యాధి నరాల కణాలలో ఉన్న సత్తువను తొలగించి మెదడు, వెన్నుపాము రెండు కలిసి పనిచేయడాన్ని నిలిపివేస్తుంది.

(ii) "పార్కిన్‌సన్ వ్యాధి" నరాల వ్యవస్థకు సంబంధించి క్రమంగా పెరుగుతూవుండే వ్యాధి. వణుకుడు, కండరాలు బిగుసుకుపోవడం, కదలికలు నిదానించి, నియంత్రణలో లేకపోవడం.....ఈ వ్యాధి లక్షణాలు. ఇది ప్రధానంగా మధ్యవయస్కులలో, వృద్ధులలో తమ మెదడులోని నరాలవ్యవస్థకు సంకేతాలు పంపగల ప్రాతిపదిక క్షీణించి, లోపాన్ని కలిగిస్తుంది.

బి) రక్తము నందు లోపము (లోపభూయిష్ట రక్తపు వ్యాధులు)

(i) "హిమోఫిలియా" అనునది తల్లినుండి తన మగసంతానానికి సంక్రమించే వ్యాధి. పురుషులకు మాత్రమేప్రభావము చూపే ఆనువంశికవ్యాధి. రక్తము, అవసరానికి గడ్డకట్టగల సాధారణ సామర్థ్యము మందగించడం లేదా లోపించడం అనునది వ్యాధి లక్షణము. చిన్నపిల్లలలో ప్రాణాంతక రక్తస్రావముగా పరిణమించడల దోషము.

(ii) "థలసేమియా" ఇది అనువంశికంగా సంక్రమించే రక్తదోషం. ఎర్ర రక్తకణాలలోని హిమోగ్లోబిన్ పరిమాణము తరగడం, లేదా పూర్తిగా లోపించినస్థితి.

(iii) "సికిల్‌సెల్ వ్యాధి": అనునది ఒకరక్తహీనత వ్యాధి.(హీమోలైటిక్ డిసార్డర్)దీర్ఘకాలిక రక్తహీనత, కీళ్ళ నొప్పులు, మరియు శరీరములోని వివిధ కణజాలములు, అవయవములు దెబ్బతినడం వలన కలిగే రుగ్మతలు ఈ వ్యాధి విలక్షణము.

5. బహుళ వైకల్యం (పైన పేర్కొన్న నిర్దిష్ట వైకల్యాలు ఒకటికంటే ఎక్కువ ఒకే వ్యక్తిలో వుండటం) బదిరత, అంధత్వము అనగా వినికిడిలోపము మరియు దృష్టి లోపము రెండు వైకల్యాలు ఒకేవ్యక్తిలో కలిగివున్నందున వ్యక్తీకరించే సామర్థ్యంలేని, అభివృద్ధి చెందలేని విద్యనభ్యసించలేని తీవ్ర అశక్తత కలిగిన స్థితి.

6. కేంద్ర ప్రభుత్వము ప్రకటన చేసే ఇతరత్రా వైకల్యం.

**డా.జి.నారాయణ రాజు**

**కార్యదర్శి, భారతప్రభుత్వం**